నేటి కందం- నేటికి అందం

దేవేంద్ర సభను బోలెడి
పావన మైనట్టి నూత్న భవనములోనన్
ఠీవిగ సంసద సభ్యులు
పావకులై వెలుగు లిడెడి పర్వము నెంతున్

(28-5-2023 క్రొత్త పార్లమెంటు భవనం ప్రారంభం)



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

అధికార యంత్రాంగం
అవినీతికి రహదారి
పైనుండి కింది వరకు
పారే మలిన గోదారి
నిన్న నేడు రేపు కూడా
నిత్యమదే దేశమంతా
కంచే చేను మేసినంకా
కట్టడెవరు చేయునంతా

-వేల్పుల నారాయణ
9440433475



website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 28-5-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :31 సంచిక:226 పేజీలు:6 వెల: రూ.1/-


## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మాట వింటే ఎప్పుడో ఉగ్రభూతం అంతమయ్యేది-ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, మే 27:: పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా 22నిమిషాల్లోనే దాయాది దేశం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పినట్లు ప్రధాని మోడీ అన్నారు. గుజరాత్ పర్యటనలో ఉన్న రెండో రోజైన ఇవాళ గాంధీనగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ? ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు రుజువులు అడుగుతున్నాయని.. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)లో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేసినట్లు తెలిపారు. గతంలో చేసిన వైమానిక దాడులపై కూడా విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయని.. కానీ ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను అంతం చేసినట్లు చెప్పారు.

**అశాంతి సృష్టిస్తే సహించేది లేదు..**

దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమన్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ "ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని అన్నారు.

## దేశవ్యాప్తంగా మళ్లీ కలవరపెడుతోన్న కరోనా వైరస్

### -దేశవ్యాప్తంగా 1000 దాటిన కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ మే 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చైనాలో పుట్టి.. ప్రపంచమంతా వ్యాప్తి చెంది.. లక్షలాది మంది ప్రాణాలు బలిగొన్న కోవిడ్(అనీలతిట-19) మరోసారి భారత్‌లో కోరలు చాస్తుంది. దేశవ్యాప్తంగా మళ్లీ కరోనా వైరస్ వ్యాప్తి ప్రజలను కలవరపెడుతోంది. గత వారం రోజుల్లోనే 750 మందికి పైగా ఈ వైరస్ (అనీలతిట-19) బారిన పడినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీల్లో కొత్త కేసులు పెరిగినట్లు పేర్కొంది. కేరళలో కొత్తగా 335 ఇన్ఫెక్షన్లు నమోదు అయ్యాయదీంతో కేరళలో యాక్టివ్ కేసుల సంఖ్య 430కి చేరింది. మహారాష్ట్రలో 153, ఢిల్లీలో 104 కేసులు నమోదు అయ్యాయి. గుజరాత్‌లో 83, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, పశ్చిమ బెంగాల్‌లో 12 కేసులు ఉన్నాయ. బాధితులు చాలా వరకూ ఇంట్లోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని.. కేసుల పెరుగుదలతో భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర స్పష్టం చేసింది. అధిక కేసుల నేపథ్యంలో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాపిడ్ రెస్పాన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలప చర్చించింది. వ్యాధి తీవ్రత లేకున్నా అందరూ జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన 18 మంది మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్ మే 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా లో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ బెటాలియన్‌లో చురుకుగా ఉన్న నలుగురితో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. వారిలో 10 మందిపై కలిపి మొత్తం రూ.38 లక్షల రివార్డు ఉంది.సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు ఆ 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు. కాగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్దఎత్తున మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ నేపథ్యంలో వీరు లొంగిపోయినట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో రుతురాగం.. ముందుగానే వచ్చేసిన నైరుతీ !



హైదరాబాద్, మే 27:తెలంగాణ రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరాన్ని మంగళవారం రుతు పవనాలు తాకుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

దీంతో నగరంలో ఎప్పుడైనా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరికలు జారీచేసింది. సిటీలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పలు ప్రాంతాల్లో 40 నుంచి 60 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుంచి 3.1 నుంచి 5.8 కి.మీ మధ్యలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని తెలిపింది.

దీని ప్రభావంతో ఈరోజు (మంగళవారం) ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని, 29లోగా బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నది. దీంతో 27,28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## ఆదాయ పన్ను రిటర్న్ దాఖల తేది పెంపు

న్యూఢిల్లీ, మే 27: ఆదాయ పన్ను రిటర్నుల దాఖలుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. 2025-26 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఈ గడువు 2025 జులై 31తో ముగియాల్సి ఉండగా, ఇప్పుడు దానిని సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్‌ను జారీ చేయడంలో కొంత జాప్యం జరగడం ఈ గడువు పొడిగింపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ విషయంపై ఆదాయపు పన్ను శాఖ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేసింది. "2025-26 మదింపు సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం అవసరం. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా రిటర్నులు ఫైల్ చేసేందుకు వీలుగా, జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నాం" అని ఆ ప్రకటనలో ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది.

## రోడ్డుపై చెత్త వేయవద్దన్నందుకు పారిశుద్ధ్య కార్మికులపై దాడి



హైదరాబాద్, మే 27: హైదరాబాద్ హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డి నగర్‌లో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. రోడ్డుపై చెత్త వేయవద్దు అని అన్నందుకు పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్‌పై దాడి చేశారు. దీనిపై పారిశుద్ధ్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాంరెడ్డినగర్‌లో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఊడుస్తున్నారు. ఆ సమయంలో ఓ వ్యక్తి బకెట్‌తో చెత్తను తెచ్చి రోడ్డుపై పోసేందుకు చూశాడు. ఇది గమనించిన జీహెచ్‌ఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ చెత్త వేయవద్దని కోరారు. దీంతో కోపోద్రిక్తుడైన సదరు వ్యక్తి.. అక్కడే చెత్తను పారబోసి మున్సిపల్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, కార్మికులు సుజాత, జానకి, దేవిని దుర్భాషలాడి, దాడి చేశాడు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు.. సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

న్యూఢిల్లీ, మే 27: చైనా దేశంలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీ లో భారీ పేలుడు సంభవించింది. తూర్పు ప్రావిన్స్ షాన్‌డాంగ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. మీడియా కథనం ప్రకారం.. పేలుడు సంభవించిన వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ పేలుడుతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. అయితే ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు మాత్రం తెలియరాలేదు.

పేలుడు సంభవించగానే ఆ ప్రాంతంలో వందల అడుగుల ఎత్తులో దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు దాటికి ఫ్యాక్టరీకి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. మొత్తం 232 మంది అగ్నిమాపక సిబ్బంది రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బందితోపాటు వైద్య నిపుణులను, పలు ప్రత్యేక బృందాలను కూడా ఘటనా స్థలానికి పంపినట్లు ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

వీఫాంగ్ నగరంలోని ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న షాన్‌డాంగ్ యుడావో రసాయన పరిశ్రమలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పేలుడు సంభవించిన కంపెనీలో దాదాపు 500 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ముగ్గురు..!

హైదరాబాద్, మే 27: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం ప్రతిపాదించింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ కొలీజియం ప్రతిపాదించింది. కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదిలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని, తెలంగాణ హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదిలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వీ కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది.

అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జి కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## అందాల పోటీలను రద్దు చేయాలి : పీఓడబ్ల్యూ సంధ్య




హైదరాబాద్, మే 27: ఆర్థిక ప్రయోజనాల కోసమే అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు, వెంటనే ఈ పోటీలను రద్దు చేయాలని పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ మంగళవారం ఆలేరులో పీఓడబ్ల్యూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి అంటే మహిళలను బజారు కీడ్చడం, అందచందాలను ప్రదర్శించడమేనా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను నింపుకోవడానికి అందాల పోటీలను నిర్వహించడం సబబేనా అన్నారు. రాష్ట్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన నెలకు రూ. 2,500/- తదితర హామీలను అమలు చేయకుండా వారిని అవమానించడం కాదా విమర్శించారు. అందాల పోటీలను మహిళలు చైతన్యవంతంతో ఎదుర్కోవడానికి ప్రజాస్వామిక, ప్రజా ఉద్యమాల్లో సమాజ మార్పు కోసం సాగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత మాట్లాడుతూ.. నిత్యం సమాజంలో శ్రామిక మహిళలు శ్రమ దోపిడీకి గురైతుండడంతో పాటు కుటుంబ హింస, అనేక అవమానాలకు, అత్యాచారాలు, హత్యలకు గురవుతున్నట్లు తెలిపారు. పాలకులు అందాల పోటీల పేరుతో మహిళల మనోభావాలను, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం వారిని మానసికంగా వేదించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, శశిరేఖ, జిల్లా నాయకురాలు గడ్డం పద్మ, సుంకే సుగుణ, తమ్మడి మాధవి, చిరబోయిన భద్రమ్మ, కొమ్మిడి లత, గడ్డం లక్ష్మి, ధనూజ, చిరబోయిన లక్ష్మి, ఎర్ర మైసమ్మ, దార సుగుణ, కడకంచి అనిత, ముత్తమ్మ, పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్‌లో వాహనాలు

హైదరాబాద్, మే 27: మహానగరంలోని ఐటీ కారిడార్ లో వాహనాలు దూసుకెళ్లనున్నాయి. నగర ట్రాఫిక్ సమస్యలకు వేశేష ఊరట కలిగించే మరో మైలురాయిగా.. కొండాపూర్ శిల్పా లేఅవుట్ (ఫేజ్-2) ప్రాంతంలో నిర్మించిన మల్టీలెవెల్ ఫ్లైఓవర్ ప్రజలకు అందుబాటులోకి రావడానికి సిద్ధంగా ఉంది. మల్టీ లెవల్ ఫ్లైఓవర్ పూర్తి కావడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఫ్లైఓవర్‌ను వచ్చే నెల (జూన్) మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

దాదాపు రూ.178 కోట్ల వ్యయంతో నిర్మించిన 1.2 కిలోమీటర్ల పొడవు గల ఈ ఫ్లైఓవర్, స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (రాఖీఆఖ) కింద నిర్మితమైంది. ఇది గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ఓఆర్‌ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) మధ్య అనుసంధానాన్ని మెరుగుపరిచి ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించనుంది.

**మల్టీ లెవల్ ఫ్లై ఓవర్ వివరాలు:**

గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ (ఇప్పటికే వినియోగంలో ఉంది)

శిల్పా లేఅవుట్ ఫేస్-1 ఫ్లైఓవర్ (ప్రస్తుతం అందుబాటులో ఉంది)

కొత్తగా నిర్మించిన శిల్పా లేఅవుట్ ఫేస్-2 ఫ్లైఓవర్ (ఇప్పుడే పూర్తయ్యింది), ఇప్పటిక ఉన్న రెండు ఫ్లైఓవర్ల పైన నిర్మితమైంది.

ఈ ఫ్లైఓవర్ తో కలిపి రాఖీఆఖ కింద మొత్తం 42 ప్రాజెక్టులలో 37 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. కాగా, శిల్పా లేఅవుట్ ఫేస్-2 ఫ్లైఓవర్ తో నగరంలో ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లలో ఒకటైన గచ్చిబౌలి వద్ద ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడమే కాకుండా, టెక్ కారిడార్‌లో ప్రయాణ వేగం పెరుగుతుంది.

**తదుపరి లక్ష్యం - రైల్వే ఓవర్ బ్రిడ్జిలు:**

SRDP కింద చేపడుతున్న 42 ప్రాజెక్టులలో, మరో రెండు కీలకమైన రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆన్‌ఓబిలు) ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. ఫలక్‌నుమా ఆన్‌ఓబి జూలై చివరి నాటికి పూర్తవుతుంది, ఆగస్టు చివరి నాటికి శాస్త్రిపురం ఖీః ని పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనులను వేగవంతం చేస్తున్నారు.

ఈ ఆన్‌ఓబిలు పూర్తయితే, దక్షిణ హైదరాబాద్ ప్రాంతాల్లో రోడ్డు-రైలు మార్గాల అనుసంధానం మరింత మెరుగవుతుంది. ఈ ప్రాజెక్టులన్నీ భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలకు హైదరాబాద్ నగరాన్ని సిద్ధం చేస్తున్నాయి.

## స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### - డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి



కరీంనగర్, మే 27: స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ తప్పని సరి డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి స్పష్టం చేశారు. స్కానింగ్ మిషన్ ఉన్న ప్రైవేట్ దవాఖానలు తప్పనిసరిగా పీసీపీ ఎన్‌డీటీ చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పీసీపీ ఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ మేరకు డీఎంహెచ్ మాట్లాడుతూ.. జిల్లాలో 31 స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ ఉందని చెప్పారు.

రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరిఖనిలోని లోటస్ స్కాన్ కేంద్రం రెన్యూవల్ కోసం, పెద్దపల్లిలోని తిరుమల ఆసుపత్రి న్యూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు సమర్పించగా, సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రేయేట్ అథారిటీకి పంపినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వీ వాణిశ్రీ, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, పిడియాట్రిషియన్ డాక్టర్ రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి చైర్మన్ కావేటి రాజగోపాల్, ఇన్‌చార్జి డీపీఆర్వో జగన్ పాల్గొన్నారు.

# రోకాలకు నెలవు స్త్రీ శరీరం - ఆరోగ్య హక్కుల పరిరక్షణ చర్యలే కరువు

## (28 మే “అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం” సందర్భంగా)

ప్రకృతి మహిళలపై వివక్ష చూపింది. సృష్టిలోనే ఆమెకు కష్టాలను అంటగట్టింది. పురుషుడితో పోల్చితే మహిళలకు పుట్టుకతోనే కొన్ని శారీరక, జీవ వ్యవస్థలకు సంబంధించిన అసౌకర్యాలను కల్పించడం జరిగింది.

మహిళ గర్భం దాల్చడం, నవ మాసాలు మోయడం, ప్రసవ వేదనను అనుభవించడం, ప్రతి ప్రసవంలో పునర్జన్మను పొందడం, రొమ్ముపాలు ఇస్తూ పిల్లల్ని పెంచడం, ఆరోగ్య ప్రతికూలాల నడి అబార్షన్ చేయించుకోవడం, నెలసరి రుతుస్రావాన్ని నెలకు ఒకసారి (చొప్పున 5 రోజుల వరకు) అనుభవించడం, శారీరక అవయాల్లో తేడాలతో వివక్షకు గురి కావడం లాంటివి మహిళలకు మాత్రమే కేటాయించిన సృష్టి కర్త పురుషున్ని రారాజుగా, కుటుంబ పెద్దగా నిలపడం జరిగింది. లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం, మహిళల ఆరోగ్య హక్కులను ప్రచారం చేయడానికి, మహిళల్ని చైతన్యవంతులుగా మార్చడానికి 1987 నుంచి ప్రతి ఏట 28 మే రోజున “అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం” లేదా “ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ ఉమెన్స్ హెల్త్”ను పాటించడం ఆనవాయితీగా మారింది.

మహిళా సాధికారత, మహిళా సమానత్వం, మహిళా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, సెక్స్ ఎడ్యుకేషన్ పట్ల కనీస అవగాహన కొరవడడం లాంటి సమస్యలు అనాదిగా మహిళా లోకాన్ని వేదిస్తున్నాయి.

“సెక్స్ అండ్ రిప్రొడక్టివ్ హెల్త్ అండ్ రైట్ (ఎస్ఆర్‌హెచ్ఆర్)” అంశాన్ని అవగాహన పర్చడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

### మహిళల్ని వేధిస్తున్న ప్రధాన అనారోగ్యాలు:

మహిళలు, బాలికలు ఆజన్మాంతం వివక్ష వలయంలో చిక్కి నరకయాతన అనుభవిస్తున్నారు. మహిళ గోడును వినే నాధుడే కరువైనాడు. ఆమెకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేవు. పెళ్లి చేసుకోవడానికి ఆమె అంగీకారం అవసరం లేదు. గృహ హింసకు ఆమె వీపు ఓ దెబ్బలకు వేదిక. గర్భం దాల్చడానికి లేదా అబార్షన్ చేసుకోవడానికి ఆమె అనుమతి అవసరం లేదు. చివరకు భర్తతో లౌంగిక సంబంధానికి ఆమె అనుమతి అవసరం లేదు. ఆమెకు ఇష్టం లేకపోయినా, అనారోగ్యంతో ఉన్నా ఆయన చేతిలో నలిగి పోవాల్సిందే. రుతుస్రావ చక్రంలో తగు ఆరోగ్య సురక్షలు అందుబాటులో లేవు. అనారోగ్యానికి ఆమె శరీరమే వేదిక. ప్రసవ సమయంలోనే మరణించే మహిళల సంఖ్య కూడా ఎక్కువే. గర్భాశయ/రొమ్ము/జననేంద్రియ క్యాన్సర్, స్థూలకాయం, మధుమేహం, జననేంద్రియ అనారోగ్యాలు, తల్లిగా అనారోగ్యం, రుతువిరతి, నిరాశ/ఆందోళన, ఆస్టియోపోరెసిస్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, పోషకాహారలోపం, శారీర వ్యాయాల లోపం, థైరాయిడ్ రుగ్మతలు, గుండె జబ్బులకు ఆమె దేహమే అనుకూలం. రక్తహీనత, లింగ వివక్ష, మూత్రనాళ అనారోగ్యాలు, మూత్రశాలలు తగినన్ని లేకపోవడం, స్థూలకాయం, లౌంగిక సంబంధ వ్యాధులు, రుతుస్రావ అనారోగ్యాలు, గర్భస్థ సమస్యలు, సంతానలేమికి ఆమె కారణం అంటూ వేధించడం, లౌంగిక విజ్ఞానం లోపించడం లాంటి అంశాలతో పాటు పలు రకాల లౌంగిక సంబంధ వ్యాధులకు మహిళ లేదా బాలిక శరీరం ఓ ప్రయోగశాలగా మారింది.

లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కులను మహిళలకు విధిగా కల్పిస్తేనే సామాజిక న్యాయం, లింగ సమానత్వం, సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయి. నా శరీరం, నా హక్కు అనే నినాదం మహిళకు రక్షణ కావాలి. పురుషులు మహిళల అభిప్రాయాలకు గౌకరవం ఇవ్వాలి. అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం–2025 ఇతివృత్తంగా “ఇన్ సాలిడారిటీ వి రెసిస్ట్ : అవర్ ఫైట్, అవర్ రైట్” అనే అంశం తీసుకొని తగు విధంగా ప్రచారం చేస్తున్నారు. మహిళల లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కును పురుషాధిక్య సమాజం కాపాడాలి. మహిళలకు తగు స్వేచ్ఛను ఇవ్వడం, వివక్షకు దూరంగా ఉండడం, గృహ హింసకు తావులేకుండా ఉండడం నేటి పురుషాధిక్య సమాజ కనీస బాధ్యత.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సముద్ర ఉత్పత్తుల నుంచి పర్యాటకం, వాణిజ్యం వరకు తీరప్రాంతాలలో భారత్ కొత్త సానుకూల వ్యవస్థను నిర్మిస్తోంది: ప్రధాని

న్యూఢిల్లీ, మే 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లోని భుజ్‌లో రూ. 53,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి, కొన్నింటీని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కచ్ ప్రజలకు ప్రధానమంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విప్లవకారులను, వీరమరణం పొందిన యోధులను ప్రత్యేకించి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ శ్యామ్‌జీ కృష్ణ వర్మను ప్రధాని స్మరించుకున్నారు. కచ్ కు చెందిన పుత్రులు, పుత్రికల ధైర్యం, సంకల్పం సేవలను ప్రధాని ప్రశంసించారు. వారికి అభివాదం తెలియజేశారు.

పవిత్ర భూమి కచ్ లో ఆశాపుర మాత దివ్య ఉనికిని గుర్తు చేస్తూ, శ్రీ మోదీ ఆమెకు నివాళులు అర్పించారు. ఈ ప్రాంతంపై ఆమె నిరంతర ఆశీస్సులకు గాను కృతజ్ఞతలు తెలుపుతూ, అక్కడి ప్రజలకు కూడా తన గౌరవాన్ని తెలియజేశారు.

కచ్ తో తమ ప్రగాఢ అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, ఈ జిల్లాను ఎన్నోసార్లు సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ భూమి తన జీవన దిశను రూపుదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, ఇప్పుడు జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని ఆయన పేర్కొన్నారు. నర్మదా నదీ జలాలు కచ్ ప్రాంతానికి చేరినప్పుడు తన అదృష్టంగా భావించానని ఆయన గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి ముందు నుంచే తాను తరచూ కచ్ కి వచ్చేవాడినని, జిల్లా కార్యాలయంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవాడినని తెలిపారు. కచ్ రైతుల ధృఢ సంకల్పాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వారి స్ఫూర్తి ఎప్పుడూ గొప్పదిగా ఉండేదని ప్రశంసించారు. ఈ ప్రాంతంలో గడిపిన అనేక సంవత్సరాల అనుభవం కచ్ అభివృద్ధికి తాను చేసిన కృషికి ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

అద్భుతమైన విజయాన్ని సాధించడంలోనమ్మకం, నిరంతర శ్రమ శక్తిని కచ్ రుజువు చేసిందని ప్రధాని అన్నారు. ఒక భయానక భూకంపం అనంతరం ఈ ప్రాంత భవిష్యత్తుపై చాలా మందిలో అనిశ్చితి సందేహాలు తలెత్తాయని, అయితే, కచ్ మళ్లీ నిలబడుతుందనే నమ్మకం తనకు ఎప్పుడూ ఉందని, ఆ విశ్వాసాన్ని ప్రజలే సాకారం చేసారని ఆయన అన్నారు. “ఈరోజు కచ్ వ్యాపారం, వాణిజ్యం, పర్యాటకానికి ఒక ప్రధాన కేంద్రంగా నిలిచింది” అని ప్రధాని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాంత పాత్ర మరింత విస్తరించబోతోందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. కచ్ వేగవంతమైన అభివృద్ధిని చుస్తున్నందుకు, దానికి తోడ్పాటుగా ఉండగలిగినందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా మౌలిక వసతులు, ఆర్థిక అభివృద్ధికి ఉద్దేశించిన రూ. 50,000 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు భారత్ ప్రముఖ నీలి ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ) గా, హరిత ఇంధనానికి అంతర్జాతీయ కేంద్రంగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఈ విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు గానూ కచ్ ప్రజలను ప్రధాని హృదయపూర్వకంగా అభినందించారు.

“కచ్ ప్రపంచంలోనే అతిపెద్ద హరిత ఇంధన కేంద్రంగా ఎదుగుతోంది” అని శ్రీ మోదీ పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్‌ను భవిష్యత్తు ఇంధనంగా అభివర్ణిస్తూ, దాని విప్లవాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రత్యేకంగా వివరించారు. కార్లు, బస్సులు, వీధిదీపాలు వంటి వాటిని త్వరలో గ్రీన్ హైడ్రోజన్ ఆధారంగా నడపబోతున్నామని, ఇది భారత ఇంధన రంగాన్ని సంపూర్ణంగా మార్చివేసే మార్గంలో ఉందని శ్రీ మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గుర్తించిన మూడు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లలో కాండ్లా ఒకటిగా ఉన్నదని ఆయన తెలిపారు. కచ్ లో కొత్త గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని, ఈ కేంద్రంలో ఉపయోగించే సాంకేతికత పూర్తిగా “మేడ్ ఇన్ ఇండియా” అని ఆయన తెలిపారు. భారతదేశ సౌర విప్లవంలో కూడా కచ్ కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొంటూ, ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్రాజెక్టులలో ఒకటి ఈ ప్రాంతంలో నిర్మాణంలో ఉందని ఆయన తెలిపారు. ఖావ్డా కాంప్లెక్స్ ఏర్పాటుతో కచ్ ప్రపంచ ఇంధన పటంలో తన స్థానం సుస్థిర పరుచుకుందని శ్రీ మోదీ పేర్కొన్నారు.

ప్రజలపై విద్యుత్ వ్యయ భారాన్ని తగ్గిస్తూ సరిపడా విద్యుత్ అందేలా చూసుకోవటంలో ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ప్రధాని.. గుజరాత్ లో ఇప్పటికే లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చిన పీఎం సూర్య గర్ ముఫ్త్ బిజ్లీ యోజనను ప్రధానంగా ప్రస్తావించారు. సముద్రతీర ప్రాంతాల ఆర్థిక ప్రాముఖ్యతపై మాట్లాడుతూ.. సముద్ర రంగ అభివృద్ధి అనేక దేశాల వృద్ధిలో కీలకమైనదిగా ఉందని అన్నారు. భారతదేశ సుసంపన్న వారసత్వం, చారిత్రక వాణిజ్యం, అభివృద్ధికి ధోల వీరా, లోథాల్ వంటి ప్రాచీన ఓడరేవు నగరాలను ప్రధాన ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఈ వారసత్వాన్ని ప్రేరణగా తీసుకొని ఓడరేవుల కేంద్రంగా నగరాలను విస్తరించాలన్న దార్శనికతపై ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. సముద్ర ఆహారం, పర్యాటకం, వాణిజ్యం కలగలిసిన కొత్త సముద్ర వ్యవస్థను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఓడరేవులను ఆధునీకీకరించడం, విస్తరించడంలో భారీగా పెట్టుబడులు పెడుతున్నామని.. ఇప్పటికే ఇది మంచి ఫలితాలకు దారితీసిందని అన్నారు. మొదటిసారిగా ప్రధాన ఓడరేవులు ఒక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 15 కోట్ల టన్నుల సరుకును సరఫరా చేశాయని, ఇందులో కాండ్లా ఓడరేవు కీలక పాత్ర పోషించిందని తెలిపారు. భారత సముద్ర వాణిజ్యంలో దాదాపు మూడింట ఒక వంతు కచ్ ఓడరేవు ద్వారా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను గుర్తించామని.. కాండ్లా, ముంద్రా ఓడరేవులలో సామర్థ్యం, అనుసంధానతను నిరంతరం మెరుగుపరుస్తున్నట్లు తెలియజేశారు. కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి కొత్త జెట్టీ, మెరుగుపరిచిన కార్గో నిల్వ సదుపాయంతో సహా పలు సరుకు రవాణా సంబంధిత సౌకర్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. సముద్ర రంగంపై పెరిగిన ప్రభుత్వ దృష్టిని ప్రధానంగా ప్రస్తావించిన ప్రధాని.. ఈ రంగ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. నౌకా నిర్మాణ ప్రాముఖ్యతపై కూడా ప్రధానంగా మాట్లాడారు. భారత్ దేశీయ అవసరాల కోసం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాల కోసం కూడా పెద్ద నౌకలను తయారు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలు సముద్ర రంగంలో దేశ యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని వ్యాఖ్యానించారు.

కచ్‌కు తన వారసత్వ సంపద పట్ల ఉన్న లోతైన గౌరవాన్ని ప్రసావించిన మోదీ.. అదే ఇప్పుడు ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో చోదక శక్తిగా మారిందని అన్నారు. భుజ్‌లో వస్త్రాలు, ఆహార శుద్ధి, సిరామిక్స్, ఉప్పు తయారీ వంటి వివిధ పరిశ్రమలలో గత రెండు దశాబ్దాల్లో కనిపించిన అద్భుతమైన వృద్ధిని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. కచ్ ఎంబ్రాయిడరీ, బ్లాక్ ప్రింటింగ్, బంధాని వస్త్రం, తోలు పని వంటి కచ్ సంప్రదాయ చేతిపనులకు విస్తృత గుర్తింపు వచ్చిందని అన్నారు. భుజోడి గ్రామాన్ని చేనేత కళకు సంబంధించిన సజీవ మ్యూజియంగా వర్ణించారు. అజ్రాఖ్ ప్రింటింగ్ సంప్రదాయం ప్రత్యేకతను ప్రశంసించారు. దీనికి ఇప్పుడు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ వచ్చిందని, దీనితో ఈ కళకు సంబంధించిన అధికారిక మూలంగా కచ్‌కు గుర్తింపు లభించిందని అన్నారు.

ఈ గుర్తింపు ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. గిరిజన కుటుంబాలు, చేతివృత్తులవారికి ఇది చాలా ముఖ్యమని.. ఇది వారి సాంస్కృతిక గుర్తింపు, హస్తకళలను బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు.

తోలు, వస్త్ర పరిశ్రమలకు మద్దతు ఇచ్చేందుకు బడ్జెట్‌లో ప్రకటించిన పలు కీలక విషయాలను ప్రధానంగా తెలిపిన ఆయన.. ఈ రంగాలను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

కచ్‌లోని కష్టపడి పనిచేసే రైతులను ప్రశంసించిన ఆయన.. సవాళ్లను అధిగమించడంలో వారి పట్టుదలను ప్రస్తావించారు. గుజరాత్‌లో భూగర్భ జలాలు తీవ్రంగా క్షీణించి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న సమయాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నర్మదా ఆశీస్సులు, ప్రభుత్వం అంకితభావంతో చేపట్టిన పనులతో పరిస్థితి మారిపోయిందన్నారు. కచ్ గమనాన్ని మార్చటంలో కెవాడియా నుంచి మోడ్కుబా వరకు కాలువ విస్తరణ పోషించిన కీలక పాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. నేడు కచ్ నుంచి మామిడి, ఖర్జూరం, దానిమ్మ, జీలకర్ర, డ్రాగన్ ఫ్రూట్ వంటి వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత గతాన్ని గుర్తుచేసుకుంటూ.. పరిమిత అవకాశాల కారణంగా కచ్ ఒకప్పుడు వలసలను ఎదుర్కొందని, అయితే సాధించిన అద్భుతమైన పురోగతితో స్థానిక యువత ఇప్పుడు కచ్‌లోనే ఉపాధిని పొందుతున్నారని అన్నారు. ఇది ఈ ప్రాంతంలో జరుగుతోన్న అభివృద్ధిని తెలియజేస్తుందన్నారు.

భారతదేశ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం తమ ప్రభుత్వానికి కీలకమైన ప్రాధాన్యతగా ఉందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. పర్యాటకం పెద్ద ఎత్తున ఉపాధిని సృష్టించగల రంగమని అన్నారు. కచ్ దాని గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, సహజ సౌందర్యంతో ఈ రంగంలో విస్తరించేందుకు అనుకూల స్థితిలో ఉందని ప్రధానంగా ప్రస్తావించారు. కచ్‌లో జరిగే రణ్ ఉత్సవ్‌కు సంబంధించి పెరుగుతోన్న ప్రజాదరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది మరిన్ని కొత్త శిఖరాలకు చేరుకుంటుందని అన్నారు. స్మృతి వాన్ స్మారక చిహ్నాన్ని శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. యునెస్కో దీనిని ప్రపంచంలోని అత్యంత అందమైన మ్యూజియంలలో ఒకటిగా గుర్తించిందని గుర్తు చేశారు. కచ్ పర్యాటక పరిశ్రమ రాబోయే సంవత్సరాల్లో మరింత వృద్ధిని సాధిస్తుందని.. ధోర్డో గ్రామం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా అంతర్జాతీయ గుర్తింపు పొందిందని వ్యాఖ్యానించారు. మాండ్వి సముద్ర తీరం సందర్శకులకు ప్రధాన ఆకర్షణగా అభివృద్ధి చెందుతోందని.. పర్యాటక సామర్థ్యాన్ని మరింత పెంచడానికి రణ్ ఉత్సవ్ సందర్భంగా మాండ్విలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని గుజరాత్ ముఖ్యమంత్రిని కోరారు. అహ్మదాబాద్, భుజ్ మధ్య నమో భారత్ రాపిడ్ రైలు ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మరింత పెంచుతుందని అన్నారు.

2014లో తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుగా మే 26 తనకు ప్రత్యేకమైనదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. పర్యాటక రంగాన్ని ప్రజలను అనుసంధానించే మార్గంగా భారత్ బలంగా విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు, అయితే పాకిస్తాన్ వంటి దేశాలు పర్యాటకానికి బదులుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని విమర్శించారు. “ఉగ్రవాదం ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమించింది.. భారత్ దానిని ఏమాత్రం ఉపేక్షించని విధానంతో ముందుకు సాగుతోంది” అని ఆయన పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనుసరిస్తున్న దృఢ వైఖరిని ఈ మిషన్ స్పష్టం చేసిందని ప్రధానమంత్రి తెలిపారు. భారత పౌరులకు హాని కలిగించే ఏ ప్రయత్నానికైనా అదే భాషలో అంతే గట్టిగా ప్రతిస్పందన ఉంటుందన్న ఆయన, భారతదేశాన్ని సవాలు చేసే ధైర్యం చేసే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసిందేనని స్పష్టం చేశారు.

"ఆపరేషన్ సిందూర్ మానవత్వాన్ని రక్షించే.. ఉగ్రవాదాన్ని నిర్మూలించే ఒక లక్ష్యం" అని ప్రధానమంత్రి వివరించారు. ఏప్రిల్ 22 ఘటన తర్వాత బీహార్‌లో జరిగిన ఒక ర్యాలీలో మాట్లాడుతూ.. ఉగ్రవాద సంస్థలను, వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామని చేసిన ప్రతిజ్ఞను ఆయన గుర్తు చేసుకున్నారు. పహల్గామ్ దాడులు జరిగి పక్షం రోజులు గడిచినా కూడా ఉగ్రవాద సంస్థలపై పాకిస్తాన్ ఎటువంటి చర్య తీసుకోని సందర్భంలో, వారికి గట్టి జవాబు ఇచ్చేందుకు భారత సాయుధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని ఆయన తెలిపారు. భారత్ తన సాయుధ దళాల సామర్థ్యాన్ని, క్రమశిక్షణను ప్రదర్శిస్తూ కచ్చితత్వంతో ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలే లక్ష్యంగా దాడులు చేసిందన్నారు. ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో నిర్మూలించ గల భారత సత్తాను ప్రపంచానికి చూపించామని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ చేపట్టిన నిర్ణయాత్మక చర్యల తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురైందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారతీయ పౌరులపై పాకిస్తాన్ దాడులకు ప్రయత్నించిందని, అయితే రెట్టింపు బలంతో భారత్ ప్రతీకారం తీర్చుకుంటూ, వారి సైనిక స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో నాశనం చేసిందని ఆయన తెలిపారు. “పాకిస్తాన్ వైమానిక స్థావరాలు, సైనిక స్థావరాలను భారత్ నాశనం చేయడం చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది” అని ఆయన అన్నారు. సాయుధ దళాల అసాధారణ నైపుణ్యం, ధైర్యం, కచ్చితత్వాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు.

పాకిస్తాన్ సైన్యం భుజ్ వైమానిక స్థావరంపై దాడి చేసిన 1971 చారిత్రాత్మక యుద్ధాన్ని గుర్తుచేసుకుంటూ, నాటి విపత్కర పరిస్థితుల్లో వైమానిక స్థావరాన్ని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించిన భుజ్ మహిళల అసాధారణ ధైర్యసాహసాలను శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు. నిరంతరం పాకిస్తాన్ బాంబు దాడుల మధ్య, భుజ్ మహిళలు 72 గంటల్లో వైమానిక స్థావరాన్ని పునర్నిర్మించి, దాని కార్యాచరణ పునరుద్ధరణకు వీలు కల్పించారని ఆయన వివరించారు. ఈ ధైర్యవంతులైన మహిళలను కలిసే అవకాశం గతంలో తనకు లభించిందన్న ప్రధానమంత్రి, కఠినమైన పరిస్థితుల్లో వారు చూపిన తెగువ, అందించిన సహకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

"సీమాంతర ఉగ్రవాదానికి, దానిని ప్రోత్సహించే వారికి వ్యతిరేకంగా భారత్ పోరాడుతోంది" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భారత్ శతృత్వం... ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులతోనే కొనసాగుతోంది. ఏ దేశానికి చెందిన ప్రజలతోనూ కాదని ఆయన వివరించారు. కచ్ నుంచి పాకిస్తాన్ పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆ దేశ ప్రజలు వారి వాస్తవిక పరిస్థితిని గుర్తించాలని ప్రధానమంత్రి కోరారు. వారి ప్రభుత్వం, సైన్యం ఉగ్రవాదాన్ని సంపాదనకు మార్గంగా ఉపయోగిస్తూ వారికి మద్దతు ఇస్తున్నాయన్నారు. ఈ మార్గం నిజంగా వారికి ప్రయోజనం కలిగిస్తుందా అని ఆలోచించాలని పాకిస్తాన్ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అధికార ఆధారిత ఎజెండాలు పాకిస్తాన్ ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయని, వారి పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాద మహమ్మారిని వదిలించుకోవాలంటే, ఆ దేశ ప్రజలు ఒక వైఖరి తీసుకొని, ఉగ్రవాద నిర్మూలన కోసం కృషి చేయాలని ప్రధానమంత్రి సూచించారు.

భారత్ స్పష్టమైన దిశలో ముందుకుసాగుతోందని.. అభివృద్ధి, శాంతి, శ్రేయస్సుల మార్గాన్ని ఎంచుకుందని ప్రస్తావిస్తూ, అభివృద్ధి చెందిన దేశంగా మారే భారత ప్రయాణంలో కచ్ స్ఫూర్తి ఎంతో ప్రేరణనిస్తుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. త్వరలోనే, కచ్ నూతన సంవత్సరాన్ని జరుపుకోనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు ఆషాఢీ బీజ్ కోసం ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. కచ్ ప్రజల అద్భుతమైన పురోగతి, కొనసాగుతున్న అభివృద్ధి పనుల కోసం వారికి అభినందనలు తెలుపుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్రభాయ్ పటేల్, కేంద్ర విద్యుత్, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

గుజరాత్‌లోని భుజ్‌లో రూ.53,400 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. ఖావ్డా పునరుత్పాదక ఇంధన పార్కులో ఉత్పత్తి చేసే విద్యుత్తును తరలించే ప్రసార ప్రాజెక్టులు, ప్రసార నెట్‌వర్క్ విస్తరణ, తాపి వద్ద అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ వంటి విద్యుత్ రంగ ప్రాజెక్టులు, అలాగ కాండ్లా ఓడరేవు ప్రాజెక్టులు, గుజరాత్ ప్రభుత్వ బహుళ రహదారులు, జల, సౌర విద్యుత్ ప్రాజెక్టులు కూడా వీటిలో భాగంగా ఉన్నాయి.

# రైతులు శాస్త్రవేత్తల సలహాలతో పంటలను సాగు చేయాలి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఆదిలాబాద్, మే 27: రైతులు తమ పంట పొలాల్లో పండించే పంటలకు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తే మేలు చేకూరుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.

మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామంలోని రైతు వేదిక భవనంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ సాగుపై దృష్టి సారించాలన్నారు. రసాయనాల వాడకం వల్ల భూకాలుష్యం పెరిగి, మానవ మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పురాతన కాలంలో పండించిన పంటలను మళ్ళీ సాగు చేయాలని సూచించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు, ఎరువులు సరఫరా కాకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత నమూనాలపై భాగస్వామ్య సంస్థలతో కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి సమావేశం

న్యూఢిల్లీ, మే 27:మోసపూరిత నమూనాల (డార్క్ ప్యాటర్న్)కు సంబంధించి వినియోగదారుల ఆందోళనలపై మే 28న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఉన్నత స్థాయి భాగస్వామ్య సమావేశంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ – కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి ప్రసంగిస్తారు. సమస్య పరిష్కారం కోసం మరింత ప్రభావవంతమైన మార్గాలపైనా ఈ సమావేశంలో చర్చించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఆహారం, ప్రయాణం, సౌందర్య సాధనాలు, ఔషధాలు, రిటైల్, దుస్తులు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సేవలందిస్తున్న అన్ని ప్రధాన ఇ-కామర్స్ వేదికలు ఈ సమావేశంలో పాల్గొంటాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, 1ఎంజీ.కామ్, యాపిల్, బిగ్‌బాస్కెట్, మీషో, మెటా, మేక్ మై ట్రిప్, పేటీఎం, ఓలా, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, స్విగ్గీ, జొమాటో, యాత్ర, ఉబర్, టాటా, ఈజ్ మై ట్రిప్, క్లియర్ ట్రిప్, ఇండి యామార్ట్, ఇండిగో ఎయిర్లైన్స్, జిగో, జస్ట్ డయల్, మెడికా బజార్, నెట్‌మెడ్స్, ఓఎన్డీసీ, థామస్ కుక్, వాట్సాప్ వంటి ముఖ్య సంస్థలు ఇందులో సమావేశంలో పాల్గొంటాయి. వినియోగదారుల హక్కులను ముందుకు తీసుకెళ్లడంతోపాటు పారదర్శకమైన, విశ్వసనీయమైన మార్కెటును తీర్చిదిద్దడంలో పరిశ్రమల భాగస్వామ్యం కీలకమని వినియోగదారుల వ్యవహారాల శాఖ భావిస్తోందనడానికి ఈ సమావేశ భాగస్వాముల జాబితా నిదర్శనం.

కీలక పారిశ్రామిక సంస్థలతో పాటు స్వచ్ఛంద వినియోగదారుల సంస్థలు (వీసీవోలు), ప్రముఖ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు (ఎన్ఎల్‌యూ) కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నాయి. వారి ఆలోచనలు, పరిశోధన, నియంత్రణ దృక్పథాలు బలమైన, ఆచరణయోగ్యమైన పరిష్కారాలను అందించడంలో విలువైన మార్గాలను అందిస్తాయి.

వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, న్యాయబద్ధమైన వాణిజ్య విధానాలను ప్రోత్సహించడంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిధిలోని వినియోగదారుల వ్యవహారాల విభాగం అచంచలమైన నిబద్ధతతో పనిచేస్తోంది. మోసపూరిత నమూనాల (వినియోగదారులను తప్పుదోవ పట్టించడం, లేదా వారికి కొనే ఉద్దేశం లేని వస్తువులను కొనేలా న్యాయవిరుద్ధంగా ప్రేరేపించే మోసపూరిత యూజర్ ఇంటర్‌ఫేస్ నమూనా)తో న్యాయవిరుద్ధమైన వాణిజ్య పద్ధతులను అరికట్టే దిశగా ఈ విభాగం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. ఇలాంటి చర్యలు వినియోగదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. న్యాయబద్ధమైన మార్కెట్ గతిని దారి మళ్లిస్తాయి, డిజిటల్ వాణిజ్య సమగ్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి. మోసపూరిత నమూనాలను అరికట్టేందుకు ఈ విభాగం అనేక చర్యలు తీసుకుంది. భాగస్వాములందరినీ విస్తృతంగా సంప్రదించిన అనంతరం 2023 నవంబర్ 30న ఈ విభాగం మోసపూరిత నమూనాలను నివారించేందుకు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. వీటి ద్వారా ఇ-కామర్స్‌లో 13 ముఖ్యమైన మోసపూరిత నమూనాలను గుర్తించింది. కొనాలని హడావుడి చేసేలా తప్పుడు ప్రకటనలు, వినియోగదారుడికి తెలియకుండా వస్తువుల జాబితాలో ఇతర వసూళ్లను జోడించడం (బాస్కెట్ స్నీకింగ్), న్యూనతను కలిగించే మాటలు (కన్ఫమ్ షేమింగ్), బలవంతపెట్టే చర్యలు, అయిష్టంగానైనా వినియోగదారుడి సభ్యత్వాన్ని కొనసాగించే వ్యూహాలు (సబ్‌స్క్రిప్షన్ ట్రాప్), ఇంటర్‌ఫేస్ ద్వారా వినియోగదారులను ప్రేరేపించడం, తక్కువ ధరలంటూ ప్రచారంతో ఆకట్టుకుని తీరా ఎక్కువ ధరలకు విక్రయించడం, మొదట్లో ఒకధర చూపెట్టి.. అనంతరం అదనపు ఛార్జీలు (డ్రిప్ ప్రైసింగ్), మభ్యపెట్టే ప్రకటనలు, చిరాకు తెప్పించడం, తికమకపెట్టే ప్రశ్నలు, సాస్ (సాఫ్ట్ వేర్ యాజ్ ఏ సర్వీస్) బిల్లింగ్, తప్పుడు మాల్వేర్‌లు.

ఐఐటీ (బీహెచ్‌యూ) సహకారంతో 2023 అక్టోబర్ 26న ప్రారంభించిన మోసపూరిత నమూనాల నిరోధక హ్యాకథాన్ ఈ విభాగం చేపట్టిన నిర్దేశక కార్యక్రమాల్లో ఒకటి. దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ ఆవిష్కరణల పోటీ సాంకేతిక మార్గాలను రూపొందించేందుకు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థులు, వ్యక్తులను ఆహ్వానించింది. మోసపూరిత నమూనాలను గుర్తించి, అరికట్టేందుకు యాప్‌లు, బ్రౌజర్ ఎక్స్‌టెన్షన్లు, ఏఐ సాధనాల వంటి పరిష్కారాలను రూపొందించే దిశగా వారిని ప్రోత్సహిస్తోంది. హ్యాకథాన్ ఫలితాల ఆధారంగా ఐఐటీ (బీహెచ్‌యూ) సహకారంతో మూడు శక్తిమంతమైన వినియోగదారు రక్షణ యాప్‌లను రూపొందించింది. 2024లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించారు.

మోసపూరిత పద్ధతులను గుర్తించి, నివారించడం కోసం సంబంధిత విభాగం విస్తృతంగా వినియోగదారుల అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. అంతేకాకుండా ఇ-కామర్స్ వేదికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఇ-కామర్స్ లో వినియోగదారుల రక్షణ కోసం సమగ్ర, సమ్మిళిత విధానాన్ని రూపొందించడం కోసం ఇ-కామర్స్ వేదికలు, విధాన నిర్దేశక మేధో సంస్థలు, వినియోగదారుల సంస్థలతో నిరంతరం చర్చిస్తోంది.

వినియోగదారుల రక్షణ, సులభతర వాణిజ్యం వేర్వేరు కావని, అవి పరస్పరం పూరకమైన లక్ష్యాలని వినియోగదారుల వ్యవహారాల విభాగం విశ్వసిస్తోంది. వ్యాపారాలకు సమాన అవకాశాలను ప్రోత్సహిస్తూ.. నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా నిర్వహణలో ఈ విభాగం అనుసరిస్తున్న పురోగామి, భాగస్వామ్య విధానాలకు ఈ సమావేశం నిదర్శనం. ఇలాంటి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా... వినియోగదారుల భద్రతకు అధిక ప్రాధాన్యమిచ్చే, డిజిటల్ మార్కెట్లను నిష్పాక్షికంగా, పారదర్శకంగా, జవాబుదారీగా నిర్వహించేలా భవిష్యత్ విధానాలను సాధించే దిశగా వినియోగదారుల వ్యవహారాల విభాగం ముందుకు వెళుతున్నది.

# సర్వం కోల్పోయిన బాధితునికి ఫైనాన్స్ ఆటోని ఇప్పించిన ఎస్కే గ్రూప్



ఆదిలాబాద్, మే 27: ఇటీవల మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో తుఫాన్ వర్షానికి పలువురి గృహాలపై కప్పు, పశువులు, తినుబండారాలు నాని ముద్దాయి సర్వం కోల్పోయిన గిరిజనేత్ర గ్రామానికి చెందిన సాబ్లే జైత్రం వికలాంగుడుగా ఉండి సర్వం కోల్పోయాడు. ఆయన దినచర్య ఆటోతో రోజువారి కూలీ సంపాదన కోల్పోయినందులకు ఫైనాన్స్ కంపెనీ వారు ఆయన ఆటోను తీసుకువెళ్లడంతో వారిని సంప్రదించి ఆ ఆటోకు ఉన్న ఫైనాన్స్ డబ్బులను వెడమ ఫౌండేషన్ ఎస్కే గ్రూప్ చైర్మన్ జే కృష్ణ తన వంతు డబ్బులను పూర్తిగా కట్టి ఆ ఫైనాన్స్ ఆటోను సాబ్లె జైత్రంకు అందించారు.

జీవితంలో అవసరం పడితే అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా జే కృష్ణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జుతో సంప్రదించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తన వంతు ప్రయత్నిస్తానన్నారు. తెలంగాణాలో వర్షాలు గత ఏడాది కన్నా ముందుగా వస్తున్నందుకు, ఇందులో గాలితో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ శ్యామ్ రావు, బస్సి సర్దార్, డాకురే శత్రుఘన్, జాదో రమేష్, మేడే వార్ అదినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం.. 11 కమిటీలు ఏర్పాటు చేసిన కవిత



హైదరాబాద్, మే 27: సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ జాగృతి ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. మంగళవారం ఉదయం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సింగరేణి ఏరియా జాగృతి శ్రేణులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి జాగృతి కమిటీల ఏర్పాటు చేశారు. 11 ఏరియాలకు కో-ఆర్డినేటర్లను ఎమ్మెల్సీ కవిత నియమించారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా..

ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో జాగృతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని, అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో అంతం చేయాలని చూస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీ కోసం పని చేస్తున్నారని, అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదని విమర్శించారు.

# ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు

బెంగళూరు, మే 27: కర్ణాటకకు చెందిన ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బీజేపీ ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, ఎ. శివరామ్ హెబ్బర్‌లను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈరోజు వరకు వాళ్లు పార్టీకి సంబంధించిన ఏ పదవిలో ఉన్నా ఆ పదవులన్నింటి నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొంది.

పార్టీ కేంద్ర క్రమశిక్షణా కమిటీ కార్యదర్శి ఓం పాఠక్ జారీ చేసిన లేఖలో.. ఈ ఏడాది మార్చి 25న ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని.. అయితే, వారి వివరణలు సంతృప్తికరంగా లేవని కమిటీ భావించి, తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షోకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సంతృప్తికర సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొన్నారు. కాగా, ఈ బహిష్కరణపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ కమిటీ చేపట్టిన క్రమశిక్షణా చర్యను ఆయన తప్పుబట్టారు. ఇక, సోమశేఖర్ యశ్వంత్‌పూర్, హెబ్బార్ యల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# సుస్థిరమైన వృద్ధి, అంతర్జాతీయ నేతృత్వం.. వ్యూహాత్మక చోదకంగా బొగ్గు

న్యూఢిల్లీ, మే 27:2014లో ఇదే రోజున, అంటే మే 26న మొదటిసారి ప్రధానమంత్రిగా శ్రీ నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించారు. పునరుజ్జీవనం లక్ష్యంగా భారత పయనం మొదలైంది. నాటి నుంచి ప్రతీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులొచ్చాయి. పునరుత్పాదక ఇంధనం, బొగ్గు ఇందుకు ముఖ్యమైన ఉదాహరణలు.

గత ఆర్థిక సంవత్సరంలో 1 బిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి, పంపిణీతో భారత్ రెట్టింపు విజయం సాధించింది. ఇది మన ఇంధన భద్రత అవసరాలను బలోపేతం చేయడమే కాకుండా, తక్కువ ఖర్చుతో కూడుకున్న, విశ్వసనీయ, నిరంతర విద్యుత్ సరఫరాకు కూడా విశేషంగా దోహదపడుతుంది. మైనింగ్‌లో ప్రత్యక్షంగా పనిచేస్తున్న దాదాపు 5 లక్షల మంది కార్మికుల తోపాటు పరోక్షంగా ఈ రంగానికి దోహదపడుతున్న అనేక మంది కార్మికుల కృషికి ఈ విజయం నిదర్శనం.

ఈ విజయం రాత్రికి రాత్రే వచ్చింది కాదు. దశాబ్ద కాలంగా సాగుతున్న విస్తృతమైన సంస్కరణల ఫలితమిది. 2014లో బొగ్గు రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉంది. ఓవైపు డిమాండ్ అనూహ్యంగా పెరుగుతుండగా, మరోవైపు బొగ్గు ఉత్పత్తిలో తీవ్రమైన లోటు ఉండేది. బొగ్గు, లిగ్నైట్ ఉత్పత్తి 2009?2010లో 566 మిలియన్ టన్నుల నుంచి 2013?2014లో 610 మిలియన్ టన్నులకు స్వల్పంగా పెరిగింది. 1.89 శాతంగా ఉన్న ఈ సంచిత వార్షిక వృద్ధి రేటు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మన అవసరాలకు సరిపోయేది కాదు. కొత్తగా ఎన్నికైన నరేంద్ర మోదీ ప్రభుత్వానికి అతిపెద్ద సవాళ్లలో ఇదొకటి. 2015లో సుప్రీంకోర్టు 204 బొగ్గు బ్లాకులను రద్దు చేయడంతో సమూలమైన మార్పుల దిశగా చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి అవకాశం లభించింది. 2020లో వాణిజ్యపరంగా బొగ్గు తవ్వకాన్ని ప్రవేశపెట్టారు. పారదర్శకత, పోటీతో కూడిన కొత్త శకానికి ఇది నాంది పలికింది.

పదేళ్ల తర్వాత, ఈ ఏడాది మార్చి వరకు దాదాపు 150 బొగ్గు గనులను విజయవంతంగా వేలం వేశారు. 2020 జూన్‌లో వాణిజ్యపరమైన బొగ్గు గనుల తవ్వకాలను ప్రారంభించమని గౌరవ భారత ప్రధానమంత్రి చెప్పినప్పటి నుంచీ 11 రౌండ్లు పూర్తయ్యాయి. ఇటీవల ఈ ఏడాది మార్చిలో ప్రారంభించిన 12వ రౌండ్ వేలం కొనసాగుతోంది. ఫలితాలే చెబుతున్నాయి: గత దశాబ్ద కాలంలో దేశంలో బొగ్గు ఉత్పత్తిలో 70% వృద్ధి నమోదైంది. పారదర్శకత, సమర్థత, సుస్థిరతల సమ్మేళనంతో ఈ రంగం భారీ వృద్ధిని నమోదు చేసింది. దాదాపు రూ. 2.50 లక్షల కోట్ల వేలం ప్రీమియంలతో రాష్ట్ర ప్రభుత్వాలు అతిపెద్ద లబ్ధిదారుల్లో ఒకటిగా ఉన్నాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు రాయల్టీలు అందుతున్నాయి.

వ్యూహాత్మక భాగస్వామిగా ప్రైవేటు రంగం

స్వాతంత్ర్యానంతరం బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి, వృద్ధిలో కొత్త శకానికి నాంది పలికేందుకు అనేక అవకాశాలున్నాయి. అయితే, ప్రైవేటు రంగాన్ని సమర్థంగా ఉపయోగించుకునేలా వ్యూహాత్మక అవగాహన లేకపోవడం ముఖ్యమైన లోపం. సరుకు రవాణా ఈక్వలైజేషన్ వంటి విధానాలు మైనింగ్ ప్రాంతాలకు దగ్గరగా పరిశ్రమలను నెలకొల్పేలా ప్రోత్సహించలేదు. వాటికి దూరంగా ఫ్యాక్టరీలు ఏర్పాటవడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టాలు కలిగాయి.

బొగ్గు గనుల పరిశ్రమపై ప్రభుత్వ నియంత్రణ అధికంగా ఉండడం, అలాగే బొగ్గు నిక్షేపాలున్న లేదా ఆ అవకాశమున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో.. నాటి ఉక్కు, గనులు, ఇంధన మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ 1957 మే 17న లోక్‌సభలో బొగ్గు నిక్షేప ప్రాంతాల (సేకరణ, అభివృద్ధి) బిల్లును ప్రవేశపెట్టారు. 1951 - 1956 మధ్యమొదటి పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి మన దేశ బొగ్గు ఉత్పత్తి 38 మిలియన్ టన్నులు. సభలో మంత్రి మాట్లాడుతూ.. "మన దేశం కన్నా 13 రెట్లు చిన్నదైన బ్రిటన్‌లో బొగ్గు ఉత్పత్తి 230 మిలియన్ టన్నులు. అమెరికాను తీసుకుంటే అది సంవత్సరానికి 460 మిలియన్ టన్నులు. సోవియట్ యూనియన్‌లో ఇది దాదాపు 390 మిలియన్ టన్నులుగా ఉంది. చైనా కూడా ఇటీవల తన బొగ్గు ఉత్పత్తిని ఏటా 100 నుంచి 120 మిలియన్ టన్నులకు పెంచింది" అన్నారు.

1990 నాటికీ బొగ్గు ఉత్పత్తి దాదాపు 200 మిలియన్ మెట్రిక్ టన్నుల వద్దే ఉంది. ప్రైవేటు రంగ ఆవిష్కరణ, సాహసోపేత సామర్థ్యాలపై నమ్మకం లేకపోవడం, భారతీయ యువతలో ఔత్సాహిక పారిశ్రామిక స్ఫూర్తి పెద్దగా లేకపోవడం వంటి అంశాలు దీనికి కారణం. నేడు అనుసరిస్తున్న వాణిజ్యపరమైన వేలం విధానం కారణంగా.. గతానికి భిన్నంగా పారదర్శకమైన, నిర్మాణాత్మకమైన పద్ధతిలో ప్రైవేటు రంగం కీలక భాగస్వామిగా ఉపయోగపడుతోంది.

పర్యావరణ... సుస్థిరత సమస్యల పరిష్కారం

బొగ్గు, గనుల రంగం సంబంధిత పర్యావరణ సమస్యలు దశాబ్దాలుగా దాటవేతకు గురయ్యాయి. కానీ, గడచిన దశాబ్దానికిపైగా కాలంలో సుస్థిరతకు ప్రాధాన్యమిస్తూ అనేక చర్యలు చేపట్టాం. ఈ మేరకు భారీ స్థాయిలో అటవీకరణ, గనుల తవ్వకంలో పర్యావరణ హిత విధానాలతోపాటు కాలుష్యరహిత బొగ్గు సాంకేతికతల అనుసరణ వగైరాల ద్వారా ఈ రంగంలో పర్యావరణ సమస్య స్థాయిని తగ్గించాం.

అలాగే దేశవ్యాప్తంగా వైవిధ్యీకరణ వేగం పుంజుకుంది. ప్రస్తుత సౌర-పవన విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లు, కోల్ ఇండియా తొలి బొగ్గేతర కీలక ఖనిజ గనుల సమీకరణ ఇందులో అంతర్భాగాలు. బొగ్గు ఉత్పత్తిలో పేలుడు రహిత గనుల వాటా ఇప్పుడు 55 శాతం కావడంతో కాలుష్యం గణనీయంగా తగ్గింది. దీనికితోడు రూ.8,500 కోట్ల వ్యయంతో బొగ్గును వాయువుగా మార్చే ప్రాజెక్టుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. అంతేగాక ఈ కాలుష్యరహిత బొగ్గు ప్రత్యామ్నాయ సాంకేతికతలో పెట్టుబడి పెంపు, సుస్థిర ఇంధన భవితకు భరోసా దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. రాబోయే కాలంలో గని మూసివేత ఒక ప్రథమ ప్రాధాన్యంగా ఉంటుంది. తదనుగుణంగా సముచిత, ప్రగతిశీల, సుస్థిర పద్ధతులలో గని మూసివేత కార్యకలాపాలకు శ్రీకారం చుట్టే దిశగా మార్గదర్శకాలను సవరిస్తోంది.

భూమి దిగువ పొరలకు భంగం కలగని రీతిలో భూగర్భ గనుల తవ్వకం వల్ల ఒనగూడే పర్యావరణ ప్రయోజనాలను ప్రభుత్వం గుర్తించింది. దీనివల్ల ఉద్గారాల తగ్గుదలతోపాటు ఎక్కువ లోతుల నుంచి బొగ్గు వెలికితీతకూ అవకాశం ఉంటుంది. అందుకే, ఈ విధానానికి మా ప్రభుత్వం మరింత ప్రోత్సాహమిస్తోంది. బొగ్గు ఉత్పత్తి 2029-30 నాటికి 100 మిలియన్ టన్నుల స్థాయికి చేరగల స్పష్టమైన భవిష్యత్ ప్రణాళికతో ఇప్పటికే ఇది పూర్తి నిబద్ధతతో అమలవుతోంది.

మరోవైపు సమీప రవాణా సంధానం (ఫస్ట్ మైల్ కనెక్టివిటీ)గల ప్రాజెక్టులను మామంత్రిత్వ శాఖ వేగంగా అమలు చేస్తోంది. ఈ మేరకు తవ్విన బొగ్గులో 90 శాతాన్ని కన్వేయర్ బెల్టులు, సిలో, రాపిడ్ లోడింగ్ సిస్టమ్స్, వాటర్ స్ప్రింక్లర్లు తదితర యాంత్రిక, పర్యావరణ హిత వ్యవస్థల ద్వారా లోడింగ్‌కు పంపుతారు.

దేశంలో బొగ్గు ఉత్పత్తి-పంపిణీ రికార్డు స్థాయిలో సాగుతున్నప్పటికీ చైనా, ఆస్ట్రేలియా, అమెరికా, ఐరోపా దేశాల్లో తలసరి బొగ్గు ఇంధన వినియోగం భారత్‌తో పోలిస్తే గణనీయంగా అధికం. అంతేగాక బొగ్గు ఇంధన మొత్తం వినియోగం రీత్యా కూడా చైనాతోపాటు అభివృద్ధి చెందిన 'ఒఇసిడి' కూటమి దేశాల తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. ఇక విద్యుచ్ఛక్తి మొత్తం స్థాపిత సామర్థ్యంలో బొగ్గు వాటా తగ్గుముఖం పట్టింది. దేశంలో 2014?2015 నాటికి ఈ వాటా 60 శాతం కాగా, ఇప్పుడు 47 శాతానికి దిగివచ్చింది. సౌర-ఇతర పునరుత్పాదక వనరులు పెరగడమే ఇందుకు కారణం. అయినప్పటికీ, దేశాన్ని 2047నాటికి వికసిత భారత్‌గా రూపుదిద్దడంలో బొగ్గు కీలక ప్రాథమిక ఇంధన వనరుగా కొనసాగుతుంది.

అందువల్ల, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడమే కాకుండా సుస్థిర బొగ్గు ఉత్పత్తి దిశగా పర్యావరణ హిత చర్యల ఆవిష్కారం, ఆచరణ మధ్య సమతౌల్యం సాధించడానికి మనమంతా నిరంతరం కృషి చేయాలి.

వికసిత్ భారత్-2047 దిశగా బొగ్గు రంగం

దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1.10 'ఎండబ్ల్యుహెచ్' కాగా, ప్రపంచ సగటు 3.42 'ఎండబ్ల్యుహెచ్'తో పోలిస్తే మూడింట ఒక వంతుకన్నా తక్కువే. మనం వృద్ధి పథంలో సాగుతూ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొంది, 2047 నాటికి సర్వతోముఖాభివృద్ధితో 35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందే వరకు కూడా మన ఇంధన అవసరాలు పెరుగుతూనే ఉంటాయి. అలాగే మన ఇంధన సమ్మేళనంలో బొగ్గు కీలక స్తంభంగా కొనసాగుతుంది.

భారత బొగ్గు రంగం దేశ ప్రగతికి ఉరవడి ఇవ్వడమే కాకుండా ఆధునిక మైనింగ్ ఆర్థిక వ్యవస్థలో ఏవేవి సాధ్యమో సదరు సూత్రావళిని తిరగరాస్తోంది. ఇందులో భాగంగా త్వరలోనే తన తొలి బొగ్గు వాణిజ్య ఎక్స్ఛేంజిని ప్రారంభించనుంది. పరిశ్రమలకు బొగ్గు లభ్యతలో ఈ వేదిక విప్లవాత్మక మార్పులు తెస్తుంది. అంతేగాక సముచిత వాణిజ్యం, పారదర్శక ధరల ఆవిష్కరణకు వీలు కల్పిస్తుంది. మరోవైపు మన ప్రగతిశీల ఆర్థిక వ్యవస్థను శక్తిమంతం చేసేదిశగా సుస్థిర ఇంధన సరఫరాకు భరోసా ఇస్తుంది. ఇక కార్యకలాపాల క్రమబద్ధీకరణ, పాలనలో మెరుగుదల దిశగా ఈ రంగం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను కూడా ప్రవేశపెట్టింది. భద్రత, సామర్థ్యాలకు భరోసా ఇవ్వడంలో భాగంగా పారదర్శకత, డిజిటల్ ప్రతిరూప బొగ్గు గనుల (డిజిటల్ ట్విన్స్) సాంకేతికతతో బొగ్గు గనుల డిజిటలీకరణను 'డిజికోల్' కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా 5జి సాంకేతికతలు, ఏఐ-ఆధారిత పర్యవేక్షణ, బొగ్గు రవాణా కోసం 'జీపీఎస్' ట్రాకింగ్, డ్రోన్ సర్వే, డిజిటల్ వేలం వేదికల నిర్వహణ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

ఒకనాడు అవినీతికి ఆలవాలమైన, ఉపేక్ష, అసమర్థతలతో శిలాదృశమైనదిగా అపఖ్యాతి పాలైన బొగ్గు-గనుల రంగం గత దశాబ్ద కాలంలో కనీవినీ ఎరుగని మార్పులకు లోనైంది. ఆధునికీకరణ, అంతర్జాతీయ సహకారం, సుస్థిర విధానాలపై నిశిత, నిరంతర దృష్టితో మనం భవిష్యత్తు వైపు పరికిస్తే- ప్రపంచ మైనింగ్, వనరుల ఆర్థిక వ్యవస్థలో అగ్రశక్తిగా భారత్ పాత్రను పటిష్ఠం చేయగల గొప్ప విజయాలు సాకారం కావడం తథ్యం. (కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు)

# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం

-లైసెన్సు సర్వేయర్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మే 27( నేటి నిజం ప్రతినిధి): ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన చట్టం భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ జిల్లా మహిళా సమైక్య భవన్లో లైసెన్సు సర్వేర్లు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వ్యక్తికి ఆధార లాగా భూమికి భూదార్ ఉండని, భూమిలోని ప్రతి కమతానికి మ్యాప్ కీలకం కావడంతో సర్వేయర్లు చాలా అవసరం అన్నారు.

క్షేత్రస్థాయిలో సర్వేయర్ పని కీలకమని, భూమి క్రయ విక్రయాల్లో,భూ బదిలాయింపుల్లో, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సరిహద్దుల నిర్ణయం లో, మ్యాపుల తయారీలో, సర్వేయర్ల కీలక భూమిక అన్నారు.

జిల్లావ్యాప్తంగా 298 మంది లైసెన్సు సర్వేర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 166 మందిని మొదటి దశలో శిక్షణ కార్యక్రమం అందిస్తున్నామన్నారు.

మిగతా 132 మందిని రెండవ దశలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.సర్వేయర్లు ఈ 50 రోజుల శిక్షణ కార్యక్రమంలో సాంప్రదాయ, నూతన, టెక్నాలజీ సర్వేలను నేర్చుకోవాలన్నారు.

సర్వేలలో టెక్నాలజీని జోడించాలన్నారు. సర్వేయర్లు సర్వేలపై మంచి జ్ఞానాన్ని సంపాదించుకావాలన్నారు.

రైతుల సమస్యలపై మీకు ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించబోతున్నారని వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

అనంతరం శిక్షణ పొందుతున్న సర్వేయర్లకు స్టేషనరీ ఫైల్ లని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎ డి సర్వే ల్యాండ్ రికార్డు ఐనేష్, సంబంధిత అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు , తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులతో తనిఖీలు .. భారీగా నకిలీ మందులు పట్టివేత

హైదరాబాద్, మే 27: తెలంగాణ రాష్ట్రం లో డ్రగ్ కంట్రోల్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వరంగల్ , అసిఫాబాద్ , నిజామాబాద్ జిల్లాలో ఆర్ఎంపీ, మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించారు.

వరంగల్ గిర్మాజిపేటలో సాయికిరణ్ పౌల్ట్రీ, వెటర్నరీ మెడికల్ షాపుపై తనిఖీలు చేశారు. గుర్తింపు లేని, నకిలీ వెటర్నరీ మందులు పెద్ద మొత్తంలో స్టాక్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రూ. 2.5 లక్షల విలువైన 26 రకాల వెటర్నరీ మందులు సీజ్ చేశారు. అసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో మెడికల్ షాపులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జ్వరానికి పని చేస్తుందని చెబుతూ అమ్ముతున్న నకిలీ ఆయుర్వేదిక్ మెడిసిన్ ప్లటోకోర్ టోటల్ సిరప్‌ను సీజ్ చేశారు.

ఆల్ఫాజోలం అమ్ముతున్న ముఠా గుట్టు రట్టు..

అలాగే నిజామాబాద్‌లో నిషేధిత మత్తు పదార్థం ఆల్ఫాజోలం అమ్ముతున్న ముఠా గుట్టును యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ బృందం రట్టు చేసింది. మహారాష్ట్ర కేంద్రంగా ఆల్ఫాజోలం తయారు చేసి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో అమ్ముతున్న మూడు కంపెనీలను అధికారులు మూసివేశారు. సుమారు రూ. 7 కోట్ల విలువ చేసే ఆస్తులను జప్తు చేశారు. దీనికి సంబంధించి నలుగురిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారయ్యారు. నార్కోటిక్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయితే ఆస్తులను సీజ్ చేస్తామని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

# మల్టీప్లెక్స్, సింగిల్ థియేటర్ల గుత్తాధిపత్యం సహించబోం - పవన్ కళ్యాణ్

-సినీ ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలి..
-ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలి
-టికెట్ ధరల పెంపు దరఖాస్తు ఫిల్మ్ చాంబర్ ద్వారా మాత్రమే రావాలి
-వ్యక్తిగత దరఖాస్తులకు ఇకపై అంగీకారం ఉండదు
-టికెట్ ధరలకు కంటే లోపల తినుబండారాల ధరలే ఎక్కువ
-వాటిని నియంత్రిస్తే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుంది..
-మల్టీ ఫ్లెక్స్, సింగిల్ థియేటర్ల గుత్తాధిపత్యం సహించబోం
-ఏదైనా ప్రభుత్వ పరంగా ఫిల్మ్ సంఘాల ద్వారానే సమస్యల పరిష్కారం
-తేల్చి చెప్పిన ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి, మే 27: రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కోరారు.. ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించిన వారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటనలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి కందుల దుర్గేష్ నేడు వివరాలు అందజేశారు. ఈ క్రమంలో సినిమా థియేటర్‌లు, సినీపరిశ్రమలో సమస్యలపై పవన్ మీడియా ప్రకటన విడుదల చేశారు.

ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్ లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం? తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు.

ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులను కావచ్చు? బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు కూడా టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని వెల్లడించారు. ఇందులో తనమన బేధాలు పాటించవద్దని తెలిపారు. ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే.. టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు భారీగా ఉన్నాయన్నారు. వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఎంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటి అనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వెల్లడించారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని? ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు.

# ఉపాధ్యాయులు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి.. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేయాలి



మెదక్, మే 27:ప్రభుత్వ ఉపాధ్యాయులు టెక్నాలజీనీ ఉపయోగించుకొని పాఠాలు బోధించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరిశీలించారు. ఉపాధ్యాయుల శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సెలవు రోజుల్లో కూడా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ శిబిరాలకు రావడం అభినందనీయన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉందని, విద్యా బోధనా ఫలితాలు అద్భుతమని కొనియాడారు. ఉపాధ్యాయుల కృషితో ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులుగా మారుతున్నాం న్నారు.

ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దాలి..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. గతంలో బడికి రాని విద్యార్థులను ఇంటి వరకు వెళ్ళి ఎందుకు రావడం లేదని అడిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదనీ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలని, తల్లిదండ్రులను మేల్కొలిపి విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఇరువురు కలిసి విద్యార్థుల సంఖ్యను పెంచే పాత్రలో ప్రధాన భూమిక పోదించాలని చింతా పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఎంఈఓ విద్యాసాగర్, పట్టణ కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ రామప్ప, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఈ నెల 27- 29 తేదీల్లో అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో పర్యటించనున్న విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ మిస్రీ

న్యూఢిల్లీ, మే 27:విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ మిస్రీ రేపటి (ఈ నెల 27 మంగళవారం) నుంచి ఈ నెల 29 తేదీ వరకు అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో పర్యటించనున్నారు. ఆయన అమెరికా పాలనాయంత్రాంగంలోని సీనియర్ అధికారులతో సమావేశమవుతారు. ప్రధానమంత్రి గత ఫిబ్రవరిలో చేపట్టిన అమెరికా పర్యటనకు తరువాయిగా శ్రీ మిస్రీ ఆ దేశంలో పర్యటించనున్నారు. ప్రధాని యూఎస్ పర్యటన సందర్భంగా రెండు దేశాలూ 'ఇండియా-యు.ఎస్. కాంపాక్ట్' (క్యాటలైజింగ్ ఆపర్చునిటీస్ ఫర్ మిలిటరీ పార్ట్‌నర్‌షిప్, యాక్సిలరేటెడ్ కామర్స్ అండ్ టెక్నాలజీ) పేరిట ఒక కొత్త భాగస్వామ్యానికి నాంది పలికాయి. 21వ శతాబ్దంలో సైన్య సహకారం, వాణిజ్యంలతో పాటు సాంకేతికత.. ఈ రంగాల్లో మరిన్ని అవకాశాలను కల్పించుకోవాలన్నదే ఇండియా-యు.ఎస్. కాంపాక్ట్ ఉద్దేశం.



ఆచార్య రాయప్రోలు సుబ్రహ్మణ్యం గారి స్మారకంగా
(M.A., phd, పురావస్తు, చరిత్ర పరిశోధకులు).

విశాలాక్షి సాహిత్య మాస పత్రికచే
కవితల పోటీ
చివరి తేదీ: 5-6-2025
* అంశం: సామాజిక నేపథ్యం
* 30 పంక్తులు మాత్రమే
* పోస్ట్ /కొరియర్ ద్వారానే పంపాలి
* మెయిల్, వాట్సాప్ లలో స్వీకరించలేము
బహుమతులు: ₹15,000
*మొదటి బహుమతి ₹3 వేలు
*ద్వితీయ బహుమతి ₹2 వేలు
*తృతీయ బహుమతులు 10 మందికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు
* బహుమతులను త్వరలో జరుగు విశాలాక్షి వార్షికోత్సవంలో చిరు సన్మానం మొమెంటోతో సత్కరించబడును
చిరునామా: విశాలాక్షి సాహిత్య మాస పత్రిక, 27-5-487 పద్మావతి నగర్ SVGS కాలేజీ వద్ద, బాలాజీ నగర్ Ext, నెల్లూరు, 524002 Ph: 9440465797

# మధ్యతరహా పరిశ్రమల కోసం విధాన రూపకల్పనపై నీతి ఆయోగ్ నివేదిక

న్యూఢిల్లీ, మే 27:భారత ఆర్థిక వ్యవస్థకు మధ్యతరహా పరిశ్రమలను భవిష్యత్ వృద్ధి చోదకాలుగా నిలిపే సమగ్ర ప్రణాళికను అందిస్తూ.. 'మధ్యతరహా పరిశ్రమల కోసం విధాన రూపకల్పన' పేరిట నీతి ఆయోగ్ ఓ నివేదికను విడుదల చేసింది. మధ్యతరహా పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వాటికి తక్కువ ప్రాధాన్యమే ఇస్తున్నారని ఈ నివేదిక ప్రముఖంగా పేర్కొన్నది. వాటి పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించడం లక్ష్యంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించింది. నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్, డాక్టర్ అరవింద్ వీర్మానీ సమక్షంలో వైస్ ఛైర్మన్ సుమన్ బేరీ ఈ నివేదికను ఆవిష్కరించారు.

దేశ జీడీపీలో దాదాపు 29 శాతం, ఎగుమతుల్లో 40 శాతం వాటాతోపాటు శ్రామిక శక్తిలో 60 శాతానికి పైగా ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎంఈ రంగంలో నిర్మాణాత్మక అసమతౌల్యాన్ని ఈ నివేదిక పరిశీలిస్తుంది. కీలక పాత్ర పోషిస్తున్న ఈ రంగం కూర్పు అసమానంగా ఉంది: నమోదైన ఎంఎస్ఎమ్ఈలలో 97% సూక్ష్మ సంస్థలు, 2.7% చిన్న సంస్థలు కాగా, 0.3% మాత్రమే మధ్యతరహా సంస్థలు.

అయితే, ఈ 0.3 శాతం మధ్యతరహా పరిశ్రమల నుంచే దాదాపు 40% ఎంఎస్ఎంఈ ఎగుమతులు జరుగుతున్నాయి. భారీ, ఆవిష్కరణ ఆధారిత యూనిట్లుగా వాటి సామర్థ్యాన్ని ఇంకా ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకతను ఇది స్పష్టం చేస్తుంది. వికసిత భారత్ ఏ2047లో భాగంగా స్వయంసమృద్ధి, అంతర్జాతీయ పారిశ్రామిక పోటీతత్వం దిశగా భారత పరివర్తనలో మధ్యతరహా సంస్థలను వ్యూహాత్మక పాత్రధారులుగా ఈ నివేదిక గుర్తించింది.

పరిమిత ఆర్థిక వనరులు, అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకోవడంలో పరిమితులు, పరిశోధన- అభివృద్ధికి తగినంత చేయూత లేకపోవడం, రంగాల వారీగా పరీక్ష మౌలిక సదుపాయాలు లేకపోవడం, శిక్షణ కార్యక్రమాలు - సంస్థల అవసరాలకు మధ్య అసమతౌల్యం సహా మధ్యతరహా సంస్థలు ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను ఈ నివేదిక ప్రస్తావించింది. ఇవి వాటి స్థాయిని పరిమితం చేయడంతోపాటు ఆవిష్కరణ సామర్థ్యానికీ ఆటంకంగా ఉన్నాయి.

ఈ సమస్యల పరిష్కారం కోసం, ఆరు ప్రాధాన్య రంగాల్లో లక్ష్యాల సాధన దిశగా కార్యక్రమాలతో సమగ్ర విధానాలను ఈ నివేదిక వివరిస్తుంది:

తగిన ఆర్థిక సాధనాలు: సంస్థ టర్నోవర్‌తో ముడిపడి ఉన్న నిర్వహణ మూలధన పెట్టుబడి పథకాన్ని ప్రవేశపెట్టడం, మార్కెట్ రేట్ల ప్రకారం రూ.5 కోట్ల క్రెడిట్ కార్డు సదుపాయం, రిటైల్ బ్యాంకుల ద్వారా త్వరితగతిన నిధుల పంపిణీ యంత్రాంగాలు, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణ.

సాంకేతిక ఏకీకరణ, ఇండస్ట్రీ 4.0: ఇండస్ట్రీ 4.0 అంశాలను ప్రోత్సహించేలా ప్రస్తుత సాంకేతిక కేంద్రాలను రంగాలవారీగా, ప్రాంతీయంగా అనుకూలీకరించిన ఇండియా ఎస్ఎంఈ 4.0 సామర్థ్య కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం.

పరిశోధన - అభివృద్ధి ప్రోత్సాహక యంత్రాంగం: ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖలో పరిశోధన- అభివృద్ధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం, జాతీయ ప్రాధాన్యం కలిగిన క్లస్టర్ ఆధారిత ప్రాజెక్టుల కోసం స్వయంసమృద్ధ భారత్ నిధిని ఉపయోగించడం.

క్లస్టర్ ఆధారిత పరీక్ష సదుపాయాలు: అనుమతులను సులభతరం చేయడంతోపాటు ఉత్పత్తి నాణ్యతను పెంచడానికి రంగాలవారీగా పరీక్ష, ధ్రువీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం.

నైపుణ్యాభివృద్ధి: ప్రాంతాలు, రంగాల వారీగా పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్య కార్యక్రమాలను రూపొందించడం, ప్రస్తుత పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో (ఈఎన్‌డీపీ) మధ్యతరహా సంస్థల కేంద్రీకృత సమూహాలను అనుసంధానం చేయడం.

కేంద్రీకృత డిజిటల్ పోర్టల్: ఉద్యమ్ వేదికలో ప్రత్యేక సబ్‌పోర్టల్ ఏర్పాటు చేయడం. సంస్థలు తమ వనరులను సమర్థంగా గుర్తించడంలో సాయపడేలా పథకాలను గుర్తించే సాధనాలు, అనుమతుల కోసం చేయూత, ఏఐ ఆధారిత సహాయాన్ని ఈ సబ్ పోర్టల్‌లో అంతర్భాగం చేయడం.

సమ్మిళిత విధాన రూపకల్పనను సహకారంతో కూడిన నిర్వహణ దిశగా మళ్లించడం ద్వారా మధ్యతరహా సంస్థల సామర్థ్యాన్ని పూర్తిగా ఆవిష్కరించాల్సిన అవసరం ఉందని ఈ నివేదిక స్పష్టం చేసింది. పెట్టుబడి, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, సమాచారాన్ని అందుబాటులోకి తేవడం ద్వారా.. సృజనాత్మకత, ఉపాధి, ఎగుమతుల్లో వృద్ధికి చోదకాలుగా మధ్యతరహా పరిశ్రమలు నిలుస్తాయి. 2047 నాటికి వికసిత భారత్‌ను సాకారం చేసుకోవడానికి ఇది అత్యంత కీలకమైన అంశం.

# ఎన్టీఆర్ ఆశయాలకు చంద్రబాబు తూట్లు పొడిచారు

## -ఎన్టీఆర్ కు జరిగిన అన్యాయంపై మహానాడులో చర్చించాలి
## -మాజీ మంత్రి శైలజానాథ్

అమరావతి మే 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహానటుడు సీనియర్ నాయకుడు ఎన్టీఆర్ ఆశయాలకు చంద్రబాబు తూట్లు పొడిచారని, ఈ రోజు ఎన్టీఆర్ ఆత్మ క్షోభిస్తూ ఉంటుందని, ఎన్టీఆర్ కు జరిగిన అన్యాయంపై మహానాడులో చర్చించాలని మాజీ మంత్రి శైలజానాథ్ తెలిపారు. టిడిపిది మహానాడు కాదని, దగానాడని శైలజానాథ్ అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన ఘనుడు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. టిడిపికి నిజమైన వారసులు ఎవరు? అని ప్రశ్నించారు. అసలు వారసుడు బాలకృష్ణ దబిడి..దిబిడి అంటూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలి? అని ప్రజల సంక్షేమం ఆపేసి.. విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారని శైలజానాథ్ మండిపడ్డారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారింది

## -ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు
## -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ మే 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు, నిమ్జ్‌కు భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మే 27 (నేటి నిజం ప్రతినిధి) రీజనల్ రింగ్ రోడ్డు,నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ,నిమ్జ్ ప్రత్యేక అధికారు ల తో భూసేకరణ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు.

రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య ,వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతు ందన్నారు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు.

నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డిఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం: ఐఎండీ

న్యూఢిల్లీ, మే 27: భారతీయ వాతావరణ శాఖ ఇవాళ కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా జూన్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతంనమోదు కానున్నట్లు చెప్పింది. జూన్ నెలలో సుమారు 108 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ పేర్కొన్నది. అయితే ఈ వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 106 శాతం వర్షపాతం ఉంటుందని, సగటును 87 సెంటీమీటర్ల వర్షం కురవనున్నట్లు ఐఎండీ చెప్పింది.

మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌కు చెందిన కార్యదర్శి ఎం రవిచంద్రన్ ఇవాళ మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలానికి చెందిన కోర్ జోన్‌లో ఈసారి సాధారణం కన్నా ఎక్కువ ర్షం నమోదు అవుతుందన్నారు. మాన్‌సూన్ కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా ప్రాంతాలు వస్తాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఈ ప్రాంతానికి ఎక్కువ శాతం వర్షం వస్తుంది. ఈ ప్రాంతంలోని వ్యవసాయం మొత్తం నైరుతి మీద ఆధారపడి ఉంటుంది.

వాయువ్య భారతంలో ఈసారి సాధారణ స్థాయి వర్షం ఉండనున్నది. ఈశాన్యలో ఈసారి సాధారణం కన్నా తక్కువ వర్షం ఉంటుందని ఐఎండీ పేర్కొన్నది. సెంట్రల్‌తో పాటు దక్షిణ ద్వీపకల్ప భాగంలో సాధారణం కన్నా ఎక్కువ స్థాయిలో వర్షం పడనున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు.

# భారత దేశ సంస్కృతి, సంపాదాయాలు ప్రపంచానికి ఆదర్శం

## -గురువులు దీపం లాంటి వారు, దేశం లో గురు- శిష్యు బంధం అమోఘం.
## -కంది ఐ ఐ టీ కల్చర్ ఫెస్ట్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సంగారెడ్డి మే 27(నేటి నిజం ప్రతినిధి) దేశ సంస్కృతి సంపాదాయాలు ప్రపంచానికి ఆదర్శం అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

కంది ఐ ఐ టి కల్చరల్ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కల్చరల్ ఫెస్ట్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంపాదాయాలలోనే సమాఖ్య విధానం ,ధర్మం,ఉందన్నారు.

గురువు దీపం లాంటి వారు అని, ప్రపంచనీ లో ఎక్కడ లేని విధంగా గురు శిష్య బంధం ఉందని తెలిపారు.

భారత దేశం5000 సం; చరిత్ర కల్గి ఉందన్నారు.

కల్చర్ ఫెస్ట్ అనేది ఒక ఉద్యమంగా కొనసాగుతుందన్నారు.

భారత దశ సాంప్రదాయాల్లో కుటుంబ పెద్దలకు, గురువును గౌరవించే పద్దతి ఉందన్నారు.

ఈ ఫెస్ట్ లో 240 మంది కళాకారులు పాల్గొంటున్నారని, దేశ వ్యాప్తంగా వివిధ కళలో ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూభారతదేశం అనేది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, వైవిధ్యభరితమైన సంస్కృతుల కలయికగా నిలిచిందనీ భారతీయ సంస్కృతి అనేది అనేక మతాలు, భాషలు, వర్ణాలు, కులాలు, ప్రాంతాలు కలిసిన సమ్మేళనం అని అన్నారు.

భారతదేశంలోని ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అయినప్పటికీ, ఈ వైవిధ్యాన్ని ఏకత్వంగా మలచిన గొప్పతనం భారతీయ సంస్కృతిలో ఉందనీ పేర్కొన్నారు.

కరీంనగర్ లో తాను మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కాలంలో కూచిపూడి నృత్యాన్ని నేర్చుకున్నానని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చెప్పారు.

అప్పుడు నేర్చుకున్న కూచిపూడి నృత్యం ద్వారా తాను ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండే స్వభావాన్ని అలవర్చుకునే వీలు కలిగిందని గుర్తు చేసుకున్నారు. శాస్త్రీయ, సాంస్కృతిక విలువల ద్వారా గురువుకి, దేవుడికి, భూమాతకు కృతజ్ఞత తెలుపుకునే అవకాశం పరోక్షంగానే కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తి, పద్మవిభూషణ్ పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, పద్మభూషణ్ డాక్టర్ రాజ్యం లతో పాటు 200 మంది సంగీత ప్రముఖులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి రైల్వే గేటు వద్ద గోడను తొలగించాలి.. రైల్వే అధికారులకు వినతి



హైదరాబాద్, మే 27: శివరాంపల్లి రైల్వే గేట్(ఎల్‌సీ?8) ప్రాంతంలో రోడ్డును మూసివేస్తూ అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడ కారణంగా స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి రైల్వే గేట్ ప్రాంతంలో బ్రిడ్జీ లేదా అండర్ బ్రిడ్జీని నిర్మించాలని కోరుతూ రైల్వే అడిషనల్ మేనేజర్ ఎం.ఎ.రెహమాన్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేటర్ పి.టి.దుర్గాప్రసాద్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే గేట్ నుంచి అనేక మంది ప్రయాణం కొనసాగిస్తారన్నారు. 2022లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దారిని మూసి వేసి గోడను నిర్మించారన్నారు. అప్పటి నుంచి స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ 5?6 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తు వెళుతున్నారన్నారు. ఈ విషయాన్ని గతంలో సైతం రైల్వే అధికారులకు వినతిపత్రం ద్వారా విన్నవించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య ఇంకా అలాగే ఉందన్నారు. వెంటనే ఈ ప్రాంతంలో బ్రిడ్జి, అండర్ బ్రిడ్జీ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. లేదా గోడను తొలగించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని వినతిపత్రంలో కోరామన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రాముయాదవ్, అక్కెం రఘుయాదవ్, బండ రాజేష్‌యాదవ్, ఎడ్లకాడి, సూర్యం, ఎస్.అశోక్, కవ్వగూడెం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాములకు మరమ్మతులు చేపట్టాలి : నల్ల భూపాల్‌రెడ్డి

నల్గొండ, మే 27:గత సంవత్సరం కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న చెక్ డ్యాములకు ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయం అని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. అతి భారీ వర్షాల కారణంగా చనుపల్లిలో చెక్‌డ్యాంకు పెద్ద ఎత్తున గండ్లు పడి పంటలు కొట్టుకుపోయి భారీ నష్టం జరిగిందన్నారు. ఆ గండ్లకు వెంటనే మరమ్మతులు చేపిస్తాం అని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి పనులు మొదలు పెట్టలేదన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి యేరు కింద ఉన్న రైతులకు మేలు జరిగేలా చెక్ డ్యామ్‌ను పొడిగించి ఆ గండ్లకు మరమ్మతు పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందన్నారు. మాటలేమో కోటలు దాటుతున్నాయి కానీ చేతలేమో శూన్యం అని విమర్శించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు : సీఐ ఆదిరెడ్డి




నల్లగొండ , మే 27 : ఆరుగాలం కష్టపడుతున్న రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత విత్తన దుకాణ డీలర్లపై ఉందని చండూరు సీఐ ఆదిరెడ్డి అన్నారు. విత్తన డీలర్లు బాధ్యతగా వ్యవహరించి మంచి నాణ్యమైన విత్తనాలు రైతులకు సరఫరా చేయాలని సూచించారు. మంగళవారం కనగల్ మండలంలోని పలు విత్తన దుకాణాలు, ఫెర్టిలైజర్ షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కేసులు నమోదు చేయడంతో పాటు పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరించారు.

గతంలో నకిలీ విత్తనాల కేసుతో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలన్నారు. రైతులు కంపెనీ విత్తనాలే ఎంచుకోవాలని, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాలకు వచ్చే మధ్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయొద్దని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. డీలర్లు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు అంటగడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి : కొండమడుగు నర్సింహ

నల్గొండ, మే 27:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పని కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 30న యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీఓలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నట్లు దుయ్యబట్టారు.

చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్నా ఇవ్వడం లేదన్నారు. చట్టంలో ఉన్నట్టు వేసవి అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డుతో లింక్, ఆన్‌లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలన్నారు.

# ఈ 28న పట్టుబడిన వాహనాలకు వేలం

నల్గొండ, మే 27: దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈ నెల 28న బుధవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. కార్యాలయ ప్రాంగణంలో జరిగే ఈ వేలం పాటకు ఆసక్తి గలవారు బైక్‌లకు రూ.10 వేలు, నాలుగు చక్రాల వాహనం కోసం రూ.30 వేల ధారావత్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. వాహనం దక్కించుకోని వారికి డిపాజిట్ తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. బుధవారం ఉదయం 8 గంటలకు ధరావత్ అమౌంట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ధాన్యం బస్తాలు మిల్లులకు వేగంగా తరలించాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నల్గొండ, మే 27:ధాన్యం కాంటా వేసిన బస్తాలను మిల్లులకి వేగవంతంగా తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళ వారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని, తిమ్మాపురం-1 ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపుతామని, నేడు సాయంత్రం లోపు కాంటా వేసిన బస్తాలను మిల్లులకి తరలించాలని సూచిం చారు. అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మం ది హమాలీలను ఏర్పాటు చేసుకుని వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలన్నారు.ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం ఐకేపీ నుండి 8 వేల క్వింటాలు, తిమ్మాపురం-1 నుండి 16,950 క్వింటాల ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం ప్రసాద్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ గోపి, రైతులు ఉన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై వేధింపులు మానుకోవాలి : బోలుగురి నరసింహ



నల్గొండ, మే 27: మునుగోడు మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయ్ భాస్కర్ వివిధ గ్రామాల కార్యదర్శుల మీద, ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన సామాజిక కార్యదర్శుల మీద కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోలుగురి నరసింహ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం అన్నారు.

మంగళవారం పార్టీ కార్యాలయంలో కార్యదర్శులపై ఇన్‌చార్జి ఎంపీడీఓ కక్ష సాధింపులకు వ్యతిరేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అనగారిన వర్గాలకు చెందిన కార్యదర్శులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఎక్కడా లేని విధంగా ఏ, బీ, సీ గ్రేడ్లు చేసి కార్యదర్శులను, ఇతర మండలాలకు బదిలీ చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం సరైంది కాదని మండిపడ్డారు.

అదేవిధంగా గ్రామాల్లో ఇప్పటివరకు ప్రజా ప్రతినిధుల పాలన లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ నిత్యం కృషి చేస్తున్న కార్యదర్శులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, బదిలీలు చేయడం సరైంది కాదన్నారు. అలాగే చిరు వ్యాపారస్తుల మీద ఇన్‌చార్జి ఎంపీడీఓ కక్ష సాధింపులు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేశ్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, మండల కౌన్సిల్ సభ్యులు ఎండి జానీ, కురుమర్తి ముత్తయ్య పాల్గొన్నారు.

# ఉస్మానియా దవాఖానలో తాగునీటి కోసం ఆర్‌వోప్లాంట్.. ప్రారంభించిన సూపరింటెండెంట్



హైదరాబాద్, మే 27: ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో రోగులు, సిబ్బంది తాగునీటి అవసరాన్ని తీర్చేందుకు ఆర్‌వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్ అన్నారు. దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సహకారంతో దవాఖానలోని ఎనిమిది ప్రాంతాలలో ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులు, వారి సహాయకులు, దవాఖాన సిబ్బందికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.

హాస్పిటల్‌లోని వివిధ ప్రదేశాలలో ఉన్న రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి తాగునీటి అవసరాన్ని తీర్చేందుకు ఓటీ కాంప్లెక్స్, మార్చురీ, ఎన్‌పీఆర్ బ్లాక్, నర్సింగ్ స్కూల్ సమీపంలోని జనరల్ పేషెంట్స్ వెయిటింగ్ ఏరియా, టీబీ క్లినిక్ జెన్ పబ్లిక్ ఏరియా, ఓపీ బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్, కులీకూత్‌బ్‌షాహీ బిల్డింగ్ వద్ద ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దవాఖాన ఆర్‌ఎంవోలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పిలుపు మేరకు, భారతదేశం వెల్‌నెస్‌లో ఐక్యమైంది: 10,000 కి పైగా సంస్థలు 'యోగా సంగమం' కోసం నమోదు చేసుకున్నాయి

న్యూఢిల్లీ, మే 27:మన్ కీ బాత్ యొక్క 122వ ఎపిసోడ్ సందర్భంగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతదేశ కార్పొరేట్ సంస్కృతిలో యోగా యొక్క పెరుగుతున్న ఏకీకరణను ప్రశంసించారు, ఇది జాతీయ శ్రేయస్సుకు ప్రైవేట్ రంగం యొక్క నిబద్ధతకు శక్తివంతమైన సూచిక అని పేర్కొన్నారు. ఈ స్పష్టమైన పిలుపుకు ప్రతిస్పందనగా, దేశ చరిత్రలో అతిపెద్ద కమ్యూనిటీ నేతృత్వంలోని వెల్‌నెస్ ఈవెంట్‌గా మారడానికి సిద్ధంగా ఉన్న దేశవ్యాప్తంగా చొరవ అయిన యోగా సంగం కోసం 10,000 కి పైగా సంస్థలు నమోదు చేసుకున్నాయి.

"మా కార్పొరేట్‌లు ఇందులో వెనుకబడలేదు. కొన్ని సంస్థలు తమ కార్యాలయాల్లో యోగా సాధన కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాయి. కొన్ని స్టార్టప్‌లు 'ఆఫీస్ యోగా అవర్స్'ను ఏర్పాటు చేశాయి. ప్రైవేట్ రంగం దేశ ఆరోగ్య ఉద్యమానికి ఎలా దోహదపడుతుందో చెప్పడానికి ఇది సానుకూల సంకేతం'' అని ప్రధానమంత్రి తన 'మన్ కీ బాత్' ప్రసంగంలో అన్నారు.

మంచుతో కప్పబడిన హిమాలయ శిఖరాల నుండి సూర్యకాంతితో నిండిన తీరప్రాంత దేవాలయాల వరకు భారతదేశం అంతటా లక్షకు పైగా ప్రదేశాలు యోగా సాధన యొక్క శక్తివంతమైన కేంద్రాలుగా రూపాంతరం చెందడానికి సిద్ధమవుతున్నందున యోగా సంగమం జూన్ 21, 2025న ముగుస్తుంది. పాల్గొనేవారు సాగదీయడం, శ్వాసించడం మరియు సామరస్యంగా కదులుతారు, ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అకాల బహుమతిని ప్రతిబింబిస్తారు: ఐక్యత, ఆరోగ్యం మరియు అంతర్గత శాంతికి శక్తిగా యోగా.

# రాష్ట్రంలో నియంత పాలన : సుర్వి యాదయ్య గౌడ్




నల్గొండ, మే 27: సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. బిల్లుల చెల్లింపు కోరుతూ మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించాలని పిలుపునివ్వగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. పోలీసులు సర్పంచుల ఇండ్ల దగ్గర కాపువాసి అరెస్టు చేయడం దురదృష్టకరం అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపం అయిందని, రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందన్నారు. ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.153 కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పినా సర్పంచులకు పెండింగ్ బిల్లులు అందలేదన్నారు. కేవలం కాంట్రాక్టర్లకు వాఆఈ బిల్లులు విడుదల చేసి అవి సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని చెప్పుకోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు ఎంబీ రికార్డ్ చేసి ఏఈ, డీఈతో రికార్డ్ చేయించి చెక్ మేజర్ చేయించి ఉన్న వాటిని వెంటనే స్టేట్ ఫైనాన్స్ ఎస్‌ఎఫ్సీ నిధులు విడుదల చేయాలని కోరారు. పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క పెండింగ్ బిల్లులపై సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.

# దూద్ బావి పాఠశాలకు దారి క్లియర్.. ప్రధానోపాధ్యాయుడి శాంతియుత దీక్షతో స్పందించిన ప్రభుత్వం

హైదరాబాద్, మే 27:చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎట్టకేలకు దారి క్లియర్ అయింది. పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన శాంతియుత దీక్షకు ప్రభుత్వం స్పందించింది. దీంతో సదరు ప్రహరీ గోడను తక్షణమే తొలగించి పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని హైడ్రా అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు మంగళవారం పాఠశాల దారికి అడ్డుగా ఉన్న గోడను తొలగించారు.

చిలకలగూడ దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దారి లేకపోవడంతో గత కొంతకాలంగా విద్యార్థులు పడుతున్న బాధను చూసే సమస్య పరిష్కారానికి ఎలాగైనా ముందడుగు వేయాలన్న సంకల్పంతోనే శాంతియుత దీక్ష నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

సదరు సమస్య పరిష్కారం కోరుతూ గతంలో జిహెచ్‌ఎంసి ఉన్నతాధికారులకు, పాలకులకు పలుమార్లు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

అయినా కూడా వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించడం కోసం తాను ముందడుగు వేసి దీక్షను చేపట్టినట్లు ఆయన తెలిపారు.

పాఠశాలకు దారిని ఏర్పాటు చేయాలని గతంలో జిహెచ్‌ఎంసి అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తే కోర్టు జోక్యం ఉందని, ఇంజక్షన్ ఆర్డర్లు ఉన్నాయని సంబంధిత అధికారులు సమస్యను దాటవేస్తూ వచ్చారని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. నిన్న ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి శాంతియుత దీక్షతో ఒక్కరోజులో ఆగమేఘాలమీద హైడ్రా, టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు ప్రహరీ గోడను కూల్చి వేశారని, ఇప్పుడు ఇంజక్షన్ ఆర్డర్లు అధికారులకు అడ్డు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. దీన్నిబట్టి ఇంతకాలం అధికారులు కావాలనే సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేశారని స్పష్టం తెలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆమ్యామ్యాలకు అలవాటు పడి ప్రజా సమస్యలను గాలి వదిలేయడం సరికాదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# యుద్ధానికి సిద్ధంగా ఉన్నప్పుడు శాంతి సురక్షితం - ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ, మే 27:ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ ఛైర్మన్ శ్రీ జగదీప్ ధంఖర్ ఈరోజు మాట్లాడుతూ, "జాతీయ భద్రత కోసం మనకు స్వదేశీ బలం అవసరం. బలాన్ని దృష్టిలో ఉంచుకుని యుద్ధాన్ని నివారించడం ఉత్తమం. యుద్ధానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నప్పుడు శాంతి సురక్షితం అవుతుంది?. సాంకేతిక నైపుణ్యం, సాంప్రదాయ ఆయుధ బలం కాకుండా బలం ప్రజల నుండి కూడా వస్తుంది" అని అన్నారు.

పౌరులు తమ విధులను నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తిచూపుతూ, "సమతుల్యతను కాపాడుకోవాలి. మనం ఎవరినీ పట్టించుకోకూడదు. మనం ప్రాథమిక హక్కుల కోసం ప్రయత్నిస్తాము, వాటిని 24 లీ 7 క్లెయిమ్ చేస్తాము మరియు ప్రాథమిక విధులను పూర్తిగా విస్మరిస్తాము! మనం విధులపై కాకుండా మన హక్కులపై మాత్రమే దృష్టి పెడితే, అతిపెద్ద ప్రజాస్వామ్యంలో, పురాతనమైన, అత్యంత క్రియాత్మకమైన పౌరుడి అవసరాన్ని మనం తీర్చలేము. 11 ప్రాథమిక విధులు ఉన్నాయి. ఈ విధులు మొదట్లో రాజ్యాంగంలో లేవు. మరియు నేను మీకు ఒక కారణం చెబుతాను. మన వ్యవస్థాపక తండ్రులు మనం ఈ విధులకు అనుగుణంగా ఉంటామని స్పష్టంగా ఆశించారు. మేము ఆ విధులను గౌరవిస్తాము. కానీ ముఖ్యంగా ప్రజలు వీటి గురించి తెలుసుకునేలా రాజ్యాంగంలో వాటిని పేర్కొనడం అవసరమని గమనించినప్పుడు. మరియు వీటిని 42వ సవరణ మరియు 86వ సవరణ ద్వారా ప్రవేశపెట్టారు. నేను ప్రాథమిక విధుల గురించి ఒక అవగాహన ఇవ్వవలసి వస్తే, అది జాతీయ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రజా చర్చ, ప్రజా క్రమం, ప్రజా క్రమశిక్షణ, పర్యావరణం, జీవితంలో మంచితనం అని పిలువబడే ప్రతిదానికీ ఉత్తమంగా దోహదపడటం."

''కొన్నిసార్లు మనం ఎలా దోహదపడగలమో ప్రజలు ఆశ్చర్యపోతారు స్వదేశీ అంటే ఆర్థిక జాతీయవాదంతో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ఆర్థిక జాతీయవాదం అంటే మనం స్వదేశీని వినియోగించాలి. స్థానికుల కోసం మనం ఎల్లప్పుడూ స్వరం వినిపించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఇది మన అవసరాలను తీర్చడానికి మన ప్రజలను కూడా ప్రేరేపిస్తుంది. కానీ మనం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడం ప్రారంభిస్తే, ఈ దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులను, ఈ దేశంలో తయారు చేయగల వస్తువులను, మనం వెంటనే మూడు ఇబ్బందులను ఆహ్వానిస్తున్నాము. ఒక ఇబ్బంది, మన విదేశీ మారక నిల్వలో నివారించదగిన రంధ్రం ఉంది మరియు ఇది బిలియన్ల డాలర్లలో ఉంటుంది. రెండవది, ఈ దేశంలో తయారు చేయగల వస్తువులను మనం దిగుమతి చేసుకున్నప్పుడు, మన స్వంత ప్రజల నుండి మనం పనిని లాక్కుంటున్నాము. మనం వారికి పని లేకుండా చేస్తున్నాము. మరియు మూడవదిగా, మరింత ముఖ్యంగా, మనం వ్యవస్థాపకతను మందగిస్తున్నాము. కాబట్టి ప్రతి వ్యక్తి కూడా దోహదపడవచ్చు. అతను ఏ బట్టలు ధరిస్తాడు, అతను ఏమి తింటాడు, అతను ఏమి ధరిస్తాడు, అతని బూట్లు కూడా. ప్రతిదీ. ఇవి వినియోగ వస్తువులు. మనం విదేశాలలో ఉన్న వాటిని ఇష్టపడతాము. మన జాతీయ ఆర్థిక వ్యవస్థను మనం దెబ్బతీస్తున్నామని పరిస్థితిని పట్టించుకోకుండా. కాబట్టి నేను ఆర్థిక జాతీయవాదం ప్రజల వ్యాపారం అని నొక్కి చెబుతున్నాను" అని ఆయన అన్నారు.

## ఆత్మనిర్భర్ భారత్: పరిశ్రమ భాగస్వామ్యం ద్వారా అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూషన్ మోడల్‌కు రక్షా మంత్రి ఆమోదం

న్యూఢిల్లీ, మే 27:భారతదేశ స్వదేశీ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడం మరియు బలమైన దేశీయ ఏరోస్పేస్ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించే దిశగా గణనీయమైన కృషిలో భాగంగా, రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎఎంసిఎ) ప్రోగ్రామ్ ఎగ్జిక్యూషన్ మోడల్‌కు ఆమోదం తెలిపారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎడిఎ) పరిశ్రమ భాగస్వామ్యం ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది

ఎగ్జిక్యూషన్ మోడల్ విధానం ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలకు పోటీ ప్రాతిపదికన సమాన అవకాశాలను అందిస్తుంది. వారు స్వతంత్రంగా లేదా జాయింట్ వెంచర్‌గా లేదా కన్సార్టియాగా బిడ్ చేయవచ్చు. సంస్థ/బిడ్డర్ దేశ చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా ఉండే భారతీయ కంపెనీ అయి ఉండాలి.

# కాంగ్రెస్ నాయకులు చేసిన పని సిగ్గుచేటు

**-బిఆర్‌ఎస్ పార్టీ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**-సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడుని పరామర్శించిన చల్మెడ**



రాజన్న సిరిసిల్ల, 27: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన తోపులాట, పోలీసుల లాఠీ చార్జీలో గాయపడిన సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణిని మంగళవారం వేములవాడ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అలాగే మొన్నటి రోజు కాంగ్రెస్ నాయకులు చేసిన పనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇష్టం వచ్చినట్లు రాద్ధాంతం చేయడం, వారిని అడ్డుకునే ప్రయత్నం లో పోలీసులు బిఆర్‌ఎస్ నాయకులపై లాఠీచార్జ్ చేయడం సరైంది కాద న్నారు. పోలీసులు తప్పు చేసినవారిని అడ్డు కోవాల్సింది పోయి.. అడ్డుకున్న వారిపై లాఠీ చార్జ్ చేయడం ఎంతవ రకు సమంజసమన్నారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, రాఘ వరెడ్డి, ప్రభాకర్ రావు, సత్తార్ తదితరులు ఉన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకం

**-అల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి**

**-పెటా నూతన కార్యవర్గాన్ని సన్మానించిన నరేందర్ రెడ్డి**

కరీంనగర్, ఏప్రిల్ మే 27:(నేటినిజం ప్రతినిధి) వ్యాయామ ఉపాధ్యాయులు సమాజంలో చాలా కీలకమని మరియు వారి ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించే మార్గాలు తెలుస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత, విఎన్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేందర్ రెడ్డి అన్నారు.

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామ విద్య ద్వారా విద్యార్థులకు అనేక లాభాలు జరుగుతాయని, విద్యను అత్యుత్తమ మార్గంలో బోధించేది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మాత్రమేనని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుల మాటలను అనుసరించి అమలుపరిచి విజయం వైపు పయనించాలని సూచించారు

కరీంనగర్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని, వారి ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతి రెట్టింపు అవుతున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. అదేవిధంగా పెటా వారికి అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి తరఫున అన్నివేళలో అందుబాటులో ఉంటామని, వారు చేపట్టే కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటైన కరీంనగర్ జిల్లా న్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యవర్గాన్ని వారు సన్మానించారు అధ్యక్షులుగా ఎన్నికైన శంకరయ్యని, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సిహెచ్ శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు ఎస్.సారయ్య మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జ్యోతి కూడా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పెటా సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పుదుచ్చేరిలో 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 25 రోజుల కౌంట్‌డౌన్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ ప్రతాప్రరావు జాదవ్



న్యూఢిల్లీ, మే 27:కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాప్రరావు జాదవ్, 2025 మే 27న పురస్కరించుకుని పుదుచ్చేరిలో 25 రోజుల కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తిరు. కె. కైలాష్‌నాథన్ మరియు పుదుచ్చేరి ముఖ్యమంత్రి తిరు. ఎన్. రంగసామి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

యోగా యొక్క పరివర్తన శక్తిని మరియు శారీరక మరియు మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడంలో దాని ఔచిత్యాన్ని ఆయన హైలైట్ చేశారు. "యోగా అనేది కేవలం ఒక వ్యాయామం కాదు; ఇది మనస్సు మరియు శరీరాన్ని అనుసంధానించే ఆరోగ్యకరమైన జీవనం యొక్క పురాతన కళ. యోగాను స్వీకరించేవారు శాంతి, శక్తి మరియు స్పష్టతను అనుభవిస్తారు" అని ఆయన అన్నారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వీకరించడం మన శక్తివంతమైన గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అవిశ్రాంత కృషికి నిదర్శనమని, ఆయన దార్శనికత మన యోగా వారసత్వాన్ని మొత్తం ప్రపంచానికి తీసుకెళ్లిందని ఆయన అన్నారు. "ఈ సంవత్సరం మన ప్రధానమంత్రి ఎంచుకున్న స్ఫూర్తిదాయకమైన థీమ్, 'ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం', ఆరోగ్యకరమైన గ్రహం మరియు ఆరోగ్యకరమైన మానవాళి కోసం మన సమిష్టి ఆకాంక్షను సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. యోగా అనేది వర్తమానం యొక్క ముఖ్యమైన అవసరం మరియు మన ఆరోగ్యకరమైన భవిష్యత్తులో అంతర్భాగం – ఇది ఈ చారిత్రాత్మక పుదుచ్చేరి నుండి మనం పంచుకోవాలనుకుంటున్న సందేశం" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తిరు. కె. కైలాష్‌నాథన్ మాట్లాడుతూ, "యోగా మన దేశానికి చెందిన చాలా పురాతన శాస్త్రం. ఇది శరీరం మరియు మనస్సు యొక్క ఐక్యతను సూచిస్తుంది. ఇది మానసిక ధైర్యాన్ని మరియు శారీరక శ్రేయస్సును ఏకీకృతం చేసే జీవన విధానం. మన పూర్వీకులు దీనిని అనేక వేల సంవత్సరాలుగా సంరక్షించి మనకు అందించారు. 'మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అటువంటి యోగాను ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన కృషి కారణంగా, ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది.

దీనికి, మనమందరం భారతీయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయాలి. నేడు, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. అనేక దేశాలలో, యోగాను విద్యా పాఠ్యాంశాల్లో చేర్చారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కంపెనీలు మరియు రక్షణ రంగాలలో యోగాకు మంచి ఆదరణ లభించింది' అని ఆయన అన్నారు.

పుదుచ్చేరి ముఖ్యమంత్రి తిరు. ఎన్. రంగసామి మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణం, ఆధ్యాత్మిక కేంద్రాలు మరియు సుందరమైన బీచ్‌లతో కూడిన పుదుచ్చేరి శాంతి మరియు ప్రశాంతత కలిగిన ప్రాంతం.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి : గుంటి మధుసూదన్ రెడ్డి

నల్గొండ, మే 27: తెలంగాణ వ్యాప్తంగా పంచాయతీల్లో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు గాంధేయ మార్గంలో ప్రజాభవన్ వద్ద నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న మాజీ సర్పంచులను ముందస్తుగా ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1,500 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏడాదిన్నర కావస్తున్నా ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.